రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు.. కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలకు దిక్సూచిగా మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం. వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
ప్రజల సమస్యలపై గాండీవం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది. ఎవరి ఒత్తిడి లేని వివేకరి వృత్తిని చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
9948462690 | 7981054985

https://epaper.gandeevam.in
PRGI TGTEL/25/A0888
ప్రజల సమస్యలపై
# గాండీవం
సంపుటి:01 సంచిక :33
ఎడిటర్ : ఎ.టి.రాజారావు
02 సోమవారం ఫిబ్రవరి 2026
తెలుగు దిన పత్రిక
పేజీలు : 12 వెల:రూ.1/

గాండీవం
• జన్మదిన శుభాకాంక్షలు • ప్రారంభోత్సవం
• పొలిటికల్ • శ్రద్ధాంజలి
• స్వదేశాగమనం • సినిమా
• లీగల్ ప్రకటనలు • వివాహ మహోత్సవం
• క్లాసిఫైడ్స్ • షష్టిపూర్తి మహోత్సవం
• పదవీ విరమణ • అన్ని శుభకార్యాలు
దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి
ఏటి రాజారావు సీఈవో
Contact : 9948472690

Published from: Hyderabad, Rangareddy, Medak, Karimnagar, Nizamabad, Adilabad, Khammam, Warangal, Nalgonda, Mahboobnagar.

## 2026-27 ఆర్థిక సంవత్సరానికి
# 53.5 లక్షల కోట్ల బడ్జెట్

● మొత్తం బడ్జెట్ ఎంత.. ఏ రంగానికి ఎంతెంత..? ● మూలధన వ్యయాన్ని రూ.12.2 లక్షల కోట్లకు పెంచిన కేంద్ర ప్రభుత్వం ● బయోఫార్మా, ఎంఎస్ఎంఈ రంగాలకు చెరో రూ.10,000 కోట్ల నిధులు ● వ్యక్తిగత అవసరాల దిగుమతులపై కస్టమ్స్ సుంకం 10 శాతానికి తగ్గింపు ● ఏప్రిల్ 2026 నుంచి అమల్లోకి రానున్న కొత్త ఆదాయపు పన్ను చట్టం



**తెలంగాణ ఫిబ్రవరి 1: గాండీవం**

కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఆదివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. యువశక్తిని చోదకశక్తిగా చేసుకుని, పేదలు, అణగారిన వర్గాల ప్రగతి లక్ష్యంగా ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు ఆమె తెలిపారు. మొత్తం రూ.53.5 లక్షల కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన ఈ బడ్జెట్‌లో స్థిరమైన ఆర్థిక వృద్ధి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' దార్శనికతతో అందరికీ సమాన అవకాశాలు కల్పించడం అనే మూడు ప్రధాన కర్తవ్యాలకు ప్రాధాన్యత ఇచ్చారు.

**ప్రధాన కేటాయింపులు, ఆర్థిక అంచనాలు**

2026-27 ఆర్థిక సంవత్సరంలో మొత్తం వ్యయం రూ.53.5 లక్షల కోట్లుగా అంచనా వేయగా, మొత్తం రాబడులు (అప్పులు మినహా) రూ.36.5 లక్షల కోట్లుగా ఉంటాయని బడ్జెట్‌లో పేర్కొన్నారు. కేంద్ర నికర పన్ను రాబడులు రూ.28.7 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ద్రవ్యలోటును జీడీపీలో 4.3 శాతానికి పరిమితం చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2025-26 సవరించిన అంచనాల్లో ద్రవ్యలోటు 4.4 శాతంగా ఉంది. స్థూల మార్కెట్ రుణాలు రూ.17.2 లక్షల కోట్లుగా ఉంటాయని తెలిపారు.

**మౌలిక సదుపాయాలకు భారీ కేటాయింపులు**

దేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో పెద్ద పీట వేసింది. ప్రభుత్వ మూలధన వ్యయాన్ని (పబ్లిక్ క్యాపెక్స్) గత ఏడాది రూ.11.2 లక్షల కోట్ల నుంచి ఈసారి రూ.12.2 లక్షల కోట్లకు పెంచుతున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ భారీ నిధులతో దేశవ్యాప్తంగా పలు కీలక ప్రాజెక్టులకు ఊతం లభించనుంది. ఇందులో భాగంగా పర్యావరణ అనుకూల ప్రయాణ వ్యవస్థలను ప్రోత్సహించేందుకు ఏడు హై-స్పీడ్ రైల్ కారిడార్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వీటిలో ముంబై-పుణె, పుణె-హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు కారిడార్లు ఉన్నాయి. దీంతో పాటు తూర్పున డంకుని నుంచి పశ్చిమాన సూరత్ వరకు కొత్త ప్రత్యేక సరుకు రవాణా కారిడార్లను ఏర్పాటు చేయనున్నారు. రాబోయే ఐదేళ్లలో 20 కొత్త జాతీయ జలమార్గాలను అందుబాటులోకి తీసుకురానున్నారు.

**రంగాల వారీగా నిధుల కేటాయింపు**

ఈ బడ్జెట్‌లో పలు కీలక రంగాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించారు.

**బయోఫార్మా:** బయోఫార్మా రంగంలో భారత్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చే లక్ష్యంతో 'బయోఫార్మా శక్తి' పథకాన్ని ప్రకటించారు. దీనికోసం రాబోయే ఐదేళ్లలో రూ.10,000 కోట్లు కేటాయించారు.

**ఎంఎస్ఎంఈ:** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి రూ.10,000 కోట్లతో 'ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్'ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**ఎలక్ట్రానిక్స్:** ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ తయారీ పథకం కోసం కేటాయింపులను రూ.40,000 కోట్లకు పెంచారు.

**పరిశ్రమలు:** కంటైనర్ల తయారీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు ఐదేళ్ల కాలానికి రూ.10,000 కోట్లు కేటాయించారు.

**పర్యావరణం:** కార్బన్ క్యాప్చర్, యుటిలైజేషన్ అండ్ స్టోరేజ్ (సీసీయూఎస్) టెక్నాలజీల కోసం రాబోయే ఐదేళ్లలో రూ.20,000 కోట్లు కేటాయించారు.

**పట్టణాభివృద్ధి:** నగర ఆర్థిక ప్రాంతాల (సిటీ ఎకనామిక్ రీజియన్స్) అభివృద్ధి కోసం ఒక్కో ప్రాంతానికి ఐదేళ్లలో రూ.5,000 కోట్లు కేటాయించనున్నారు.

పన్నులు, ఇతర ప్రతిపాదనలు పన్ను చెల్లింపుదారులకు సౌలభ్యం కల్పించేందుకు పలు సంస్కరణలు ప్రతిపాదించారు. ఏప్రిల్ 2026 నుంచి 'కొత్త ఆదాయపు పన్ను చట్టం, 2025' అమల్లోకి రానుంది. విదేశీ పర్యటన ప్యాకేజీలపై టీసీఎస్ రేటును 2 శాతానికి తగ్గించారు. వ్యక్తిగత వినియోగం కోసం దిగుమతి చేసుకునే వస్తువులపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని 20% నుంచి 10%కి తగ్గించడం ద్వారా సామాన్యులకు ఊరట కల్పించారు. క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే 17 రకాల మందులపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని మినహాయించారు. మరోవైపు, ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్టీటీ)ని 0.02% నుంచి 0.05%కి పెంచారు. మొత్తం మీద ఈ బడ్జెట్, దీర్ఘకాలిక వృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యంగా మౌలిక వసతులు, తయారీ రంగాలపై దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.

---



## దిశానిర్దేశం లేని అబద్ధాల బడ్జెట్ :
### పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ

**తెలంగాణ ఫిబ్రవరి 1: గాండీవం**

బడ్జెట్‌పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది విజన్, మిషన్, దిశానిర్దేశంలేని బడ్జెట్ అని, పూర్తిగా అబద్ధాలతో నిండి ఉందని ఆమె మండిపడ్డారు. ఢిల్లీ పర్యటనకు బయలుదేరేముందు కోల్‌కతా విమానాశ్రయంలో

మిగతా 12 లో

## మలయాళీగా ఈ బడ్జెట్ నన్ను సంతృప్తి పర్చలేదు
### శశిథరూర్



**తెలంగాణ ఫిబ్రవరి 1: గాండీవం**

ఒక మలయాళీగా కేంద్ర బడ్జెట్ తనను సంతృప్తిపర్చలేదని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో కేరళ పేరునే ప్రస్తావించకపోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని చెప్పారు. ఆయుర్వేదం విషయంలోగానీ, మత్స్యకారులు విషయంలో గానీ, కొబ్బరి తోటల విషయంలోగానీ కేరళ పేరు ప్రస్తావనకు రాకపోవడం శోచనీయమని అన్నారు.'కేరళకు ఆయుర్వేదంతో సుదీర్ఘ సంబంధం ఉంది.

మిగతా 12 లో

## ముగిసిన కేసీఆర్
# సిట్ విచారణ



కేసీఆర్ ను 4 గంటల 50 నిమిషాల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు

కేసీఆర్ వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో రికార్డ్ చేసిన అధికారులు

నిందితుల వాంగ్మూలాల ఆధారంగా సాగిన దర్యాప్తు

**తెలంగాణ ఫిబ్రవరి 1: గాండీవం**

మిగతా 2 లో

### ఉద్యోగాలు లేని యువత, పడిపోతున్న తయారీ రంగం, దేశం నుంచి
# తరలిపోతున్న పెట్టుబడులు,
భారత సంక్షోభాలపట్ల కేంద్రం గుడ్డిగా వ్యవహరిస్తోంది : రాహుల్‌గాంధీ



**తెలంగాణ ఫిబ్రవరి 1: గాండీవం**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఇవాళ లోక్‌సభ లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కాంగ్రెస్ ఎంపీ లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. యువతకు ఉద్యోగాలు దొరకడంలేదని, తయారీరంగం కుదేలవుతోందని, పెట్టుబడులు దేశం నుంచి తరలిపోతున్నాయని

మిగతా 12 లో

### గ్లెండేల్ స్కూల్ వార్షిక సాంస్కృతిక కార్యక్రమానికి
# ముఖ్య అతిథిగా
## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 01,గాండీవం**



పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ సన్ సిటీ క్యాంపస్‌లోని గ్లెండేల్ స్కూల్ వార్షిక సాంస్కృతిక ప్రదర్శనకు హాజరయ్యారు."కాలిడోస్కోప్ ఆఫ్ లీడర్‌షిప్"అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు నాయకత్వ విలువలు, సృజనాత్మకత, జట్టుకృషిని ప్రతిబింబించే ఉత్సాహభరితమైన ప్రదర్శనలు అందించారు.ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, వారిలోని సృజనాత్మకత మరియు ఆత్మవిశ్వాసాన్ని మెచ్చుకున్నారు.సమగ్ర విద్యాభివృద్ధికి గ్లెండేల్ స్కూల్ తీసుకుంటున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగ పడతాయని ఎంపీ పేర్కొన్నారు.



### ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటైన సిట్ ఒక
# "సీఎం ఇన్‌స్ట్రక్షన్ టీమ్"

కేసీఆర్‌కు నోటీసులు... 'సిట్'కు కొత్త అర్థం చెప్పిన హరీశ్ రావు

కేసీఆర్‌కు ఇచ్చిన నోటీసులు రాజకీయ కక్షసాధింపు చర్యలేనని ఆగ్రహం

పాలనలోని వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ డ్రామా అంటూ విమర్శలు

చట్టబద్ధం కాకపోయినా కేసీఆర్ దర్యాప్తునకు సహకరిస్తున్నారని వెల్లడి



**తెలంగాణ ఫిబ్రవరి 1: గాండీవం**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)పై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది 'సిట్' కాదని, 'సీఎం ఇన్‌స్ట్రక్షన్ టీమ్' ( అని ఆయన కొత్త అర్థం చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాల నుంచి ఫోన్‌లో ఏది చెబితే, పోలీసులు ఇక్కడ అదే పాటిస్తున్నారని ఆరోపించారు. సిట్ స్వతంత్రంగా పనిచేయడం లేదని, సీఎం కార్యాలయం

2 లో

### ఆస్తి వివరాలు వెల్లడించని
# ఉద్యోగులు
## 68,000 మందికి పైగా జీతాలు నిలిపివేత

**తెలంగాణ ఫిబ్రవరి 1: గాండీవం**



లక్నో: ఆస్తి వివరాలు వెల్లడించని ప్రభుత్వ ఉద్యోగులపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 68,000 మందికి పైగా ఉద్యోగుల జీతాలు నిలిపివేసింది. జనవరి 31 గడువులోగా మానవ సంపద పోర్టల్‌లో చరాస్తులు, స్థిరాస్తుల వివరాలను సమర్పించడంలో విఫలమైన ప్రభుత్వ ఉద్యోగుల జనవరి నెల జీతాలు నిలిపివేసినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. తప్పనిసరిగా ఆస్తుల వివరాలను అప్‌లోడ్ చేసే వరకు జీతాల నిలిపివేత కొనసాగుతుందని చెప్పారు. ఈ నిబంధనలను పాటించకపోతే క్రమశిక్షణా చర్యలు

మిగతా 2 లో

# ముగిసిన కేసీఆర్ సిట్ విచారణ

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆదివారం నందినగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్), కేసీఆర్‌ను దాదాపు 4 గంటల 50 నిమిషాల పాటు విచారించింది. విచారణ అనంతరం ఆయన వాంగ్మూలాన్ని అధికారులు నమోదు చేసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన నిందితులు ఇచ్చిన సమాచారం, వాంగ్మూలాల ఆధారంగా సిట్ అధికారులు కేసీఆర్‌పై ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. మొత్తం విచారణ ప్రక్రియను సిట్ అధికారులు ఆడియో, వీడియో రికార్డింగ్ చేశారు. విచారణ పూర్తయిన తర్వాత సిట్ బృందం కేసీఆర్ నివాసం నుంచి వెనుదిరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారులు, ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేశారన్న ఆరోపణలపై ఈ కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే పలువురిని సిట్ విచారించింది. నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగానే మాజీ సీఎం కేసీఆర్‌ను సిట్ అధికారులు విచారించినట్లు తెలుస్తోంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటైన సిట్ ఒక "సీఎం ఇన్‌స్ట్రక్షన్ టీమ్"

మొదటి పేజీ తరువాయి

నుంచి వచ్చే ఆదేశాల ప్రకారమే నడుచుకుంటోందని, "సిట్ అంటే సిట్, స్టాండ్ అంటే స్టాండ్" అన్నట్లుగా వారి వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో పరాకాష్ఠ అని హరీశ్ రావు అభివర్ణించారు. ఈ నోటీసుల వెనుక చట్టం లేదని, కేవలం సీఎం రేవంత్ రెడ్డి అహంకారం, రాజకీయ ప్రతీకారం మాత్రమే ఉన్నాయని ధ్వజమెత్తారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన నేతకు కనీస మర్యాద ఇవ్వకుండా, ఆయన నివాసం ఎక్కడ ఉందో రాష్ట్రమంతటికీ తెలిసినా, నందినగర్‌లోని ఇంటి గోడకు నోటీసులు అంటించడం కాంగ్రెస్ ప్రభుత్వ చౌకబారు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. పాలన చేతకాక, ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజా సమస్యలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే ఈ సిట్ డ్రామా ఆడుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. వరుస కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు, మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఈ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. చరిత్రను సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అయితే, ఆ చరిత్రను మలినం చేయాలని చూస్తున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# ఆస్తి వివరాలు వెల్లడించని ఉద్యోగులు

మొదటి పేజీ తరువాయి

కూడా ఉంటాయని సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం హెచ్చరించింది. కాగా, ప్రభుత్వ డేటా ప్రకారం 34,926 గ్రూప్ సీ ఉద్యోగులు, 22,624 గ్రూప్ డీ సిబ్బంది, 7,204 గ్రూప్ బీ అధికారులు, 2,628 గ్రూప్ ఏ అధికారులు నిర్దేశిత సమయంలోగా తమ ఆస్తుల వివరాలను సమర్పించడంలో విఫలమయ్యారు. మరోవైపు ప్రధాన కార్యదర్శి ఎస్పీ గోయల్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులు గడువులోగా తమ ఆస్తుల వివరాలు వెల్లడించలేదని ఉన్నతాధికారులు తెలిపారు. దీంతో ఆయా ఉద్యోగులకు ఫిబ్రవరిలో కూడా జీతాలు అందుతాయన్న గ్యారెంటీ లేదన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్‌ను చులకనగా చూపించేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు

## - ఆనాడు సోనియాగాంధీ మెడలు వంచింది కేసీఆర్ అని గమనించాలె

- ఆంధ్రోళ్లకు తొత్తుగా మారి ఉద్యమ పటిమ తెలియని మూర్ఖుడు రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్ సర్కార్‌ను ప్రజలు తిరస్కరించారని పోలీసులకు ముందే తెలిసింది
- ఎన్నికలు ఎప్పుడొస్తాయని యావత్ తెలంగాణ ప్రజలు రోజులు లెక్కపెడ్తారు
- నిరసన కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 01,గాండీవం

తెలంగాణ జాతిపిత,తెలంగాణ రాష్ట్ర సాధకులు మాజీ సీఎం కేసీఆర్‌ను ఈ సమాజం,ప్రజల ముందు చులకనగా చూపించేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రాజకీయ కక్ష సాధింపు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు అక్రమంగా సిట్ పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసనలో బాగంగా రామగిరి మండలం నాగేపల్లి ఎక్స్ రోడ్ నుండి సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ అనంతరం తెలంగాణ చౌరస్తా లో ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆనాడు సోనియాగాంధీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అగ్రగామిలో నిలిపిన గొప్పనాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆంధ్రావాళ్లకు తొత్తుగా మారి సంచులు మోసే రేవంత్‌రెడ్డి తెలంగాణ పోరాట పటిమ,ఉద్యమం గురించి తెలియని మూర్ఖుడు అని అన్నారు. ఓటుకు నోటు కేసులో రెడ్‌హ్యాండెడ్‌గా రేవంత్‌రెడ్డి దొరికిన విషయాన్ని యావత్ తెలంగాణ ప్రజలు గమనించారని ఆయన గుర్తు చేశారు. కుట్రలు కుతంత్రాలతో కేసీఆర్‌ను సమాజం ముందు చిన్నగా చూపించాలనే ప్రయత్నాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఏదో ఒక నింద మోపి దాని మీద బతుకుదామనే నీచ ఆలోచనకు యావత్ తెలంగాణ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వ నీతిని అర్థం చేసుకుంటున్నారని, నేటి యువ ఓటర్లకు కాంగ్రెస్ నీతిని రేవంత్‌రెడ్డి చూపిస్తున్నాడని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి పార్టీ ఆదేశిస్తే రామగిరిలో ముందుగానే గమనించి ఈ ప్రభుత్వం అనాథగా మారిందని, ప్రజల నుంచి తిరస్కరించబడిందని ముందే వాళ్లు దహనం చేయడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం,రేవంత్ పాలనపై విసుగు చెందిన యావత్ తెలంగాణ ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయని రోజులు లెక్కపెడుతున్నారని,అవకాశం వస్తే రేవంత్‌రెడ్డిని, ప్రభుత్వాన్ని సముద్రంలో కలుపాలని,కృష్ణాగోదావరిలో సాగనంపాలని ఎదురుచూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉండే వంద మంది నాయకుల్లో పది మంది తొత్తులు తప్ప మిగిలిన 90మంది ఈ ప్రభుత్వాన్ని ఛీదరించుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు. పదేళ్లలో ఈ రాష్ట్రాన్ని సమాజాన్ని అగ్రస్థానంలో నిలిపిన కేసీఆర్‌ను చిల్లర నోటీసులు ఇచ్చి ఫోన్ ట్యాపింగ్ పేరుతో బదనాం చేస్తున్నారని, ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేస్తారో దానికి సంబంధించిన విధివిధానాలు రాజ్యాంగంలో రాసి ఉన్నా కేసీఆర్‌పై కుట్రలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వనీతిని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడంతో నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు ముందు వరుసలో ఉండాలన్నారు. ప్రభుత్వ పనితీరుపై నిరసన తెలపడం ప్రజాస్వామ్యం కల్పించిన హక్కు అని, ఈ విషయంలో పోలీసులు అత్యుత్సాహం చూపించవద్దని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# ఓడిన ప్రజల మధ్యలోనే ఉన్నాను

నా అనుకున్న వాళ్లు ఒంటరి చేసిన ప్రజలే నా బలం ప్రజలే నా బంధువులు అని ధైర్యంగా నిలబడిన
రాజకీయం కోసం కాదు - ప్రజల సమస్యల కోసం వస్తున్నాను
టెంకురాల కిషోర్ నాల్గవ వార్డు అభ్యర్థి

జమ్మికుంట, ఫిబ్రవరి 01, గాండీవం :

నేను రాజకీయాల్లోకి రావడానికి కారణం పదవి కాదు, ప్రజల కష్టాలను దగ్గరగా చూసి, వాటికి పరిష్కారం చూపాలనే బాధ్యతాభావమే నా లక్ష్యం. పిల్లల భవిష్యత్తు, యువత ఆశలు, మహిళల భద్రత, వృద్ధుల గౌరవం, పేదల హక్కులు ఇవే నా ఆలోచనల పునాది అని జమ్మికుంట పట్టణంలోని నాలుగవ వార్డులో పోటీ చేస్తున్న టెంకురాల కిషోర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నా ఆలోచన, నా దృక్పథం నాయకుడు అంటే అధికారంలో కూర్చునే వ్యక్తి కాదు. ప్రజల మధ్య ఉండి, వారి సమస్యలను విని, పరిష్కరించే వాడే నిజమైన నాయకుడు.నేను అలాంటి నాయకుడిగా ఉండాలనుకుంటున్నాను అని అన్నారు. పిల్లల కోసం ఉచిత ట్యూషన్ సెంటర్లు, స్కూల్ యూనిఫార్మ్, పుస్తకాల సహాయం, ఆటస్థలాలు, పార్కులు, చెడు అలవాట్లపై అవగాహన కార్యక్రమాలు, ప్రతిభావంతులైన పిల్లలకు ప్రత్యేక ప్రోత్సాహం, యువత కోసం, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, ఉద్యోగ మేళాలు, స్పోర్ట్స్ గ్రౌండ్స్, క్రీడా వసతులు, లైబ్రరీ, స్టడీ సెంటర్, మహిళల కోసం మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు, ఉచిత శిక్షణ కేంద్రాలు, స్వయం ఉపాధి పథకాలు, ఉచిత ఆరోగ్య పరీక్షలు, మహిళా సహాయ కేంద్రం, వృద్ధుల కోసం ఉచిత వైద్య శిబిరాలు, పెన్షన్ సదుపాయాల సులభీకరణ, వృద్ధులకు ప్రత్యేక సహాయ కేంద్రం, గౌరవంగా జీవించే వాతావరణం, వార్డ్ అభివృద్ధి కోసం, సీసీ రోడ్లు, మెరుగైన డ్రైనేజ్ వ్యవస్థ, శుభ్రమైన తాగునీటి సరఫరా, వీధి దీపాలు, చెత్త నిర్వహణ, పార్కులు, కమ్యూనిటీ హాల్, సీసీటీవీ కెమెరాలు, ఆరోగ్యానికి ప్రాధాన్యం, ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు, మహిళల ఆరోగ్య అవగాహన, పిల్లల టీకాలపై అవగాహన, మానసిక ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. కరోనా సమయంలో కష్టకాలంలో నా ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ప్రజల మధ్య ఉండి సేవ చేయడం నా జీవితంలో ఒక గర్వకారణం అని అన్నారు. ఆహారం లేక ఇబ్బంది పడిన వారికి భోజనం, మందులు అవసరమైన వారికి మందులు, భయంతో ఉన్న వారికి ధైర్యం అందించడం నా బాధ్యతగా భావించానని చెప్పారు. ఇది ప్రచారం కోసం కాదు---మనసు చెప్పిన సేవ. ఆ రోజుల్లో నాకు దక్కిన మీ ఆశీర్వాదాలే ఈరోజు నాకు శక్తి. నా హామీ నేను గెలిస్తే ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటాను ప్రతి సమస్యను నేరుగా వింటాను ఆలస్యం లేకుండా పరిష్కారం చూపిస్తాను అవినీతి లేకుండా పనిచేస్తాను అందరికీ సమాన న్యాయం అందిస్తాను అని.నా విజ్ఞప్తి ఇది నా ఎన్నిక కాదు. ఇది మన వార్డ్ భవిష్యత్తు ఎన్నిక. మీ ఓటు నాకు కాదు--- మీ పిల్లల భవిష్యత్తుకు.మీ ఆశీర్వాదాలు, మీ నమ్మకం, మీ మద్దతుతో 4వ వార్డును ఆదర్శ వార్డ్‌గా మారుద్దాం అని టెంకురాల కిషోర్ హామీ ఇచ్చారు.





# రేపటి నుంచి యూరియా బుకింగ్ పూర్తిగా ఆన్‌లైన్

నాగర్ కర్నూల్ జిల్లా స్టాఫర్ ఫిబ్రవరి 1 గాండీవం

రైతులకు గొప్ప ఊరటనిస్తూ రేపటి నుంచి యూరియా ఎరువుల కొనుగోళ్లు పూర్తిగా ఆన్‌లైన్ మోడల్‌లో అమలవుతాయి. రంగారెడ్డి జిల్లాలో ఈ విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి రేణుకా చక్రవర్తి తెలిపారు. ఇప్పటికే తెలంగాణలో 16 జిల్లాల్లో ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ విజయవంతమైంది. ఇక రైతులు ఎరువుల దుకాణాల వద్ద క్యూలు లేదా లైన్‌లో నిలబడాల్సిన అవసరం లేదు. తమ స్మార్ట్‌ఫోన్‌లోనే యాప్ ద్వారా ఇంటి నుంచే బుక్ చేసుకోవచ్చు. యాప్ డౌన్‌లోడ్, లాగిన్ సులభం గూగుల్ ప్లే స్టోర్‌లో 'ఫెర్టిలైజర్ బుకింగ్' యాప్ ఫ్రీగా అందుబాటులో ఉంది. రైతులు లేదా పౌరులు తమ మొబైల్ నంబర్‌తో సులభంగా లాగిన్ చేసుకోవచ్చు. తెలంగాణలో ఏ జిల్లాలో ఉన్నా ఈ యాప్ ఉపయోగించి యూరియా బుక్ చేసుకోవచ్చు. మండలంలోని అధికృత రిటైలర్లు, పి ఏ సి ఎస్-సొసైటీలు, హెచ్ ఏ సి కె సర్వీసు సెంటర్ల స్టాక్‌ను రియల్‌టైమ్‌లో చూడొచ్చు. బుక్ చేసిన 24 గంటల్లోనే ఎరువు కొనుగోలు చేయాలి. లేకపోతే స్టాక్ స్వయంచాలకంగా విడుదలవుతుంది. ఎవరు అర్హులు,ఎలా బుక్ చేయాలి,పట్టా భూ యజమానులు, రోఫర్ పట్టాదారులు, నాన్-పట్టా/ ఎన్ ఓ ఎస్ రైతులు, కౌలుదారులు మాత్రమే బుక్ చేసుకోవచ్చు. పీపీబీ (పట్టా పాస్‌బుక్)తో లింక్ అయిన మొబైల్‌కు ఓటీపీ వస్తుంది. సాగు ట్యాబ్‌లో నమోదు చేసిన భూమి విస్తీర్ణం ఆధారంగా యూరియా బ్యాగుల సంఖ్య ఆటోమేటిక్‌గా నిర్ణయమవుతుంది. బుకింగ్ ×ఐ జనరేట్ అవుతుంది. బహుళ రిటైలర్ల నుంచి కూడా కొనుగోలు చేయొచ్చు. సాగు విస్తీర్ణం ఒకసారి నమోదు చేస్తే మార్పులేం. పారదర్శకత, సమర్థతకు ఈ యాప్ ఈ విధానం యూరియా పంపిణీలో పారదర్శకత, సమర్థతను పెంచుతుంది. బుకింగ్‌లు స్లాట్లుగా విభజించబడతాయి. సహాయం కోసం గ్రామాల్లో జీపీలోలు, పంచాయతీ సెక్రటరీలు, వ్యవసాయ విస్తరణ అధికారులు వాలంటీర్లుగా ఉన్నారు. "రైతులు ఈ ఆన్‌లైన్ విధానాన్ని సద్వినియోగం చేసుకుని సమయం ఆదా చేసుకోవాలి. ప్రభుత్వ సూచనలు పాటించాలి" అని రేణుకా చక్రవర్తి కోరారు.



రేపటి నుంచి ఆన్‌లైన్‌లోనే యూరియా బుకింగ్ కొనుగోళ్లు

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ హై స్కూల్‌లో ఘనంగా విజ్ఞాన ప్రదర్శన (సైన్స్ ఫెయిర్)

## ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 01,గాండీవం

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ హై స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు రూపొందించిన వినూత్న విజ్ఞాన నమూనాలు,సృజనాత్మక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాలపై విద్యార్థులు చూపిన ఆసక్తి, ప్రతిభను చూసి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రశంసలు కురిపించారు.

ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ఇటువంటి విజ్ఞాన ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని,భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాల్లో గొప్ప విజయాలు సాధించి దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు విట్టల చారి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరీ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బోధనా సిబ్బంది,ఇతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం విద్యార్థుల్లో విజ్ఞాన చైతన్యాన్ని పెంపొందించి,వారి ప్రతిభను వెలుగులోకి తీసుకురావడంలో విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు.





# మున్సిపల్ నిరంతర అభివృద్ధి మా లక్ష్యం

గత పాలకులు పట్టణాన్ని భ్రష్టు పట్టించారు- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

14 కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించిన - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 01,గాండీవం

మున్సిపల్ అభివృద్ధి నిరంతర ప్రక్రియగా ముందుకు సాగుతామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నిస్సప్రకాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణం నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఇప్పటికే సుల్తానాబాద్ పట్టణాన్ని రెండు సంవత్సరాల కాలంలో 20 కోట్లతో అభివృద్ధి చేశామని 15 కోట్లు టెండర్లు పిలిచి పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. పెద్ద చెరువును ఎనిమిది కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని ఐబి పాత భవనాన్ని కూల్చివేసి నాలుగు కోట్లతో నూతన భవనాన్ని నిర్మాణం చేస్తామని ప్రకటించారు. తెలంగాణ చౌరస్తా నుండి గట్టెపల్లి క్రాసింగ్ వరకు 7 కోట్ల 50 లక్షల తో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంలో దాదాపు 220 కి పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేదలను ఆదుకున్నామని తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డ్ కౌన్సిలర్లను ఎమ్మెల్యే ప్రకటించారు. ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఈర్ల స్వరూప రెండవ వార్డు గాజుల రాజమల్లు మూడవ వార్డు మహమ్మద్ నిషాద్ నాలుగవ వార్డు బిరుదు రాధాకృష్ణ ఐదవ వార్డు గ రిగె శోభారాణి ఆరవ వార్డు బాకం సాయికిరణ్ ఏడవ వార్డు వరప్రదీప్ 9వ వార్డు తోరికొండ ప్రభాకర్ పదవ వార్డు అంతటి పుష్పలత 11వ వార్డు కల్లాం అంజలి 12వ వార్డు దున్నపోతుల లలిత 13వ వార్డు సిద్ధ తిరుపతి 14 వ వార్డు వేగోళం పద్మ 15వ వార్డు గాదాసు మంజులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ ప్రకాశరావు మాజీ మార్కెట్ చైర్మన్ మహేందర్,అయిలా రమేష్, శ్రీగిరి శ్రీనివాస్,బిరుదు కృష్ణ, అంతటి పుష్పలత,దున్నాల సంతోష్ రావు, పెగడ పరుష రాములు,వేగోళం అబ్బయ్య గౌడ్ లతోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.





# మాజీ సీఎం కేసీఆర్‌ను చులకనగా చూపించేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు.

కర్షల్ గ్రామ మాజీ సర్పంచ్. గంప చంద్రశేఖర్ సౌకరి.

రాయికోడ్ మండలం, ప్రతినిధి, ఫిబ్రవరి 01 గాండీవం:

రాయికోడ్ మండలం. కర్చల్ గ్రామంలో, తెలంగాణ జాతిపిత, తెలంగాణ రాష్ట్ర సాధకులు మాజీ సీఎం కేసీఆర్‌ను ఈ సమాజం, ప్రజల ముందు చులకనగా చూపించేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నాడని కర్చల్ గ్రామ మాజీ సర్పంచ్. గంప చంద్రశేఖర్ (సౌకరి) అన్నారు. రాజకీయ కక్ష సాధింపు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు అక్రమంగా సిట్ పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసనలో బాగంగా కర్చల్ గ్రామంలో బసవేశ్వర చౌరస్తాకు వరకు ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కర్చల్ గ్రామ మాజీ సర్పంచ్ గంప చంద్రశేఖర్ సౌకరి మాట్లాడుతూ, ఆనాడు సోనియాగాంధీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అగ్రగామిలో నిలిపిన గొప్పనాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆంధ్రావాళ్లకు తొత్తుగా మారి సంచులు మోసే రేవంత్‌రెడ్డి తెలంగాణ పోరాట పటిమ, ఉద్యమం గురించి తెలియని నాయకుడు అని అన్నారు. ఓటుకు నోటు కేసులో రెడ్‌హ్యాండెడ్‌గా రేవంత్‌రెడ్డి దొరికిన విషయాన్ని యావత్ తెలంగాణ ప్రజలు గమనించారని ఆయన గుర్తు చేశారు. కుట్రలు కుతంత్రాలతో కేసీఆర్‌ను సమాజం ముందు చిన్నగా చూపించాలనే ప్రయత్నాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఏదో ఒక నింద మోపి దాని మీద బతుకుదామనే నీచ ఆలోచనకు యావత్ తెలంగాణ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వ నీతిని అర్థం చేసుకుంటున్నారని, నేటి యువ ఓటర్లకు కాంగ్రెస్ నీతిని రేవంత్‌రెడ్డి చూపిస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పాలనపై విసుగు చెందిన యావత్ తెలంగాణ ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయని రోజులు లెక్కపెడుతున్నారని, అవకాశం వస్తే రేవంత్‌రెడ్డిని, ప్రభుత్వాన్ని సముద్రంలో కలుపాలని, కృష్ణాగోదావరిలో సాగనంపాలని ఎదురుచూస్తున్నారని అన్నారు. పదేళ్లలో ఈ రాష్ట్రాన్ని సమాజాన్ని అగ్రస్థానంలో నిలిపిన కేసీఆర్‌ను చిల్లర నోటీసులు ఇచ్చి ఫోన్ ట్యాపింగ్ పేరుతో బదనాం చేస్తున్నారని, ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేస్తారో దానికి సంబంధించిన విధివిధానాలు రాజ్యాంగంలో రాసి ఉన్నా కేసీఆర్‌పై కుట్రలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వనీతిని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడంతో నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు ముందు వరుసలో ఉండాలన్నారు. ప్రభుత్వ పనితీరుపై నిరసన తెలపడం ప్రజాస్వామ్యం కల్పించిన హక్కు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ యువత అధ్యక్షులు. సంగమేశ్వర్ గౌడ్, జారత్ ఖాన్, జైపాల్ రెడ్డి, పవన్ కుమార్, దాదమై ప్రభు, బషీర్, గాజుల రమేష్, సల్మాన్ ఖాన్ మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గాంధీ ఆస్పత్రిలో కానిస్టేబుల్ సౌమ్య భౌతికకాయానికి మంత్రి జూపల్లి నివాళి

సౌమ్య కుటుంబ సభ్యులకు మంత్రి పరామర్శ

సౌమ్య కుటుంబానికి 'కోటి' ఎక్స్గ్రేషియా

సౌమ్య తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం.. సౌమ్య సర్వీస్ కాలానికి ప్రభుత్వ వేతనం చెల్లిస్తాం

దుండగుల వెన్ను వణికేలా కఠిన చర్యలు.. పరిశీలనలో ఎక్సైజ్ కు ఆయుధాల కేటాయింపు

సౌమ్య కుటుంబానికి ఒక్క రోజు వేతనాన్ని అందజేస్తామని ప్రకటించిన ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది

హైదరాబాద్, ఫిబ్రవరి 1: గాండీవం

విధి నిర్వహణలో అసాధారణ తెగువ ప్రదర్శించి అసువులు బాసిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో సౌమ్య భౌతికకాయానికి మంత్రి జూపల్లి కృష్ణారావు నివాళులర్పించారు. అనంతరం సౌమ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. సౌమ్య లేని లోటు భర్తీ చేయలేనిదని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు.





అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సౌమ్య కుటుంబానికి రూ. కోటి ఎక్స్గ్రేషియా ఇస్తామని, సౌమ్య తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని, సౌమ్య సర్వీస్ కాలం అంటే రిటైర్మెంట్ వయసు వరకు వేతనం చెల్లిస్తామని ప్రకటించారు. విధి నిర్వహణలో ఆమె చూపిన తెగువ, నిబద్ధత స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు ఒక్క రోజు వేతనాన్ని సౌమ్య కుంటుంబ సభ్యులకు ఇవ్వాలని నిర్ణయం తీసుకొని, తమ సహచరిని కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయం అని అన్నారు.ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది భద్రత ప్రభుత్వ కర్తవ్యమని, భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల జోలికి వచ్చే దుండగుల వెన్ను వణికించేలా అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆయుధాలు ఇచ్చే నిర్ణయం తమ ప్రభుత్వ పరిశీలనలో ఉందని, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల ముఠాల పట్ల మరింత కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

**ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి రెండు నిముషాల మౌనం పాటించి, ఘన నివాళు లర్పించారు.**

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఖురేషి, ఉప కమిషనర్లు జె.హరికిషన్, అంజన్ రావు, చంద్రయ్య, ప్రదీప్ రావు, కృష్ణ ప్రియ, డి.శ్రీనివాస్, నవీన్ కుమార్, అంజిరెడ్డి, సోమిరెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, తెలంగాణ ప్రొహిబిషన్ ఒ ఆబ్కారీ గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు టి.లక్ష్మణ్ గౌడ్, కార్యదర్శి చంద్ర శేఖర్ , విజయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, భరత్, ఏడుకొండలు, ఎగ్జిక్యూటివ్ అధికారుల సంఘం కృష్ణ, మధుబాబు, కానిస్టేబుల్ సంఘం అధ్యక్షుడు పి.రాజిరెడ్డి, నాగరాజు, అనంత్ రెడ్డి, మల్లేష్ తో పాటు సుమారుగా 500 మంది ఆబ్కారీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలను పరిష్కరించండి

మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేసిన రాజాపూర్ సర్పంచ్

రామగిరి,పిబ్రవరి 01గాండీవం

రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి--కొమురయ్య వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడిన సర్పంచ్, సింగరేణి ఓసీపీ--2 విస్తరణలో భాగంగా రాజాపూర్ గ్రామాన్ని సేకరిస్తున్న విషయం విదితమేనని తెలిపారు. ఎస్సారెస్పీ (ఎస్ ఆర్ ఎస్ పి) కెనాల్‌కు ఆనుకుని ఉన్న సుమారు 50కి పైగా ఇండ్లకు అధికారులు పర్మనెంట్ నెంబర్లు కేటాయించినప్పటికీ, కలెక్టర్ విడుదల చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్ లిస్ట్‌లో వారి పేర్లు రాలేదని, వాటిని లిస్ట్‌లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.అలాగే సింగరేణి సంస్థ 414 ఎకరాల భూమిని సేకరించేందుకు ప్రయత్నిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ఆ భూమిని ఎంజాయ్మెంట్ సర్వే చేపట్టిన తరువాతనే సేకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో అర్హులైన వారికి సింగరేణి అధికారులు పర్మనెంట్ నెంబర్లు కేటాయించకుండా టెంపరరీ నెంబర్లు మాత్రమే వేసారని, అటువంటి ఇండ్లకు పర్మనెంట్ నెంబర్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అంతేకాకుండా నేషనల్ హైవే పనుల్లో భాగంగా భూములు కోల్పోయిన పలువురు గ్రామ రైతులకు బావులు, భూములకు ఇప్పటికీ పరిహారం అందలేదని, వారికి తక్షణమే పరిహారం అందేలా చూడాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు.ఈ విషయాలపై వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఫోన్ చేసి, రాజాపూర్ గ్రామ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించినట్లు సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి--కొమురయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పుల్లెల సుమన్, కలవేనా అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



# టేక్మాల్ ప్రాథమిక ఆసుపత్రి పరిశీలన

మందులు అన్ని అందుబాటులో ఉండాలి

---జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టేక్మాల్ ఫిబ్రవరి 01, గాండీవం



పీహెచ్సీలలో మందులన్నీ అందుబాటులో ఉండాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య అధికారులకు సూచించారు.మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలోని పీహెచ్సీని ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.మందుల గదిని, రోగుల రుములను, వైద్యుల హాజరు పట్టికలను పరిశీలించారు. ఏ మందులు అందుబాటులో ఉన్నాయో అని అడిగారు.డ్యూటీ డాక్టర్ ఎవరు? రాత్రి వేళలో ఎంతమంది వైద్యులు,సిబ్బంది ఉంటున్నారని వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. . అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని, పరిశు భ్రమైన వాతావరణం లో వైద్యం అందించాలని, వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని వైద్య సిబ్బంది నీ ఆదేశించారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభీష్టం మేరకు నిజాయితీగా ప్రజా సేవ చేస్తున్నా

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 01,గాండీవం

పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి కృషి

అభివృద్ధిని చూసి ఓటేయండి

కోట్ల రూపాయలతో పట్టణాభివృద్ధి

పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 33 వార్డులకు చెందిన కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు.పూరేళ్ళ శైలజ (1 వార్డు), లక్ష్మి పస్తం (2 వార్డు), ములగూరి కమల్ (3 వార్డు), కొమ్ము సుధాకర్ (4 వార్డు), గుజ్జుల కుమారస్వామి (5 వార్డు), కట్ట పద్మావతి (6 వార్డు), ఈర్ల స్వరూప (7 వార్డు), ఎరుకల కల్పన (8 వార్డు), అక్కపల్లి సుజాత (10 వార్డు), అనూష పూదరి (11 వార్డు), దొడ్డుపల్లి జగదీష్ (12 వార్డు), పా గల శ్రీకాంత్ (13 వార్డు), మహమ్మద్ అస్గార్ పర్వేజ్ (14 వార్డు), నేతెల్ల కొమురయ్య (15 వార్డు), నంసాని శ్రీనివాస్ (16 వార్డు), తోట ఫణీందర్ (17 వార్డు), భూతగడ్డ సంపత్ (18 వార్డు), నల్లాల పద్మ (19 వార్డు), బండి రమ్యకృష్ణ (20 వార్డు), సుగిర్ల మల్లయ్య (21వార్డు), ఉప్పు స్వరూప (22 వార్డు) , తాడూరి శ్రీమన్నారాయణ (23 వార్డు), కొట్టే స్వరూప (24 వార్డు), సూది మల్ల అవ్రేష్(26 వార్డు), ఒనుకొండ సరస్వతి (27 వార్డు), తూముల లత (28 వార్డు) , ఇల్లందుల రజని (29 వార్డు)సాజిదాబాను (30 వార్డు), మంథని సర్వింగ్ (31 వార్డు), తిర్రి శ్రీలత (32 వార్డు)బూతగడ్డ స్వప్న(33 వార్డు), దేవసంధ రమాదేవి (35 వార్డు), ముస్తాక్ నాజ్ (36 వార్డు).పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం రోజున విలేకరుల సమావేశంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ.తాను ఎమ్మెల్యేగా గెలిచిన రెండేళ్ల పాలనలో రూ.40 కోట్లతో సీసీ రోడ్లు,





మురికి కాలువలు, మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు అర్బీక కార్యాలయం ఆవరణలో పాత వాటర్ ట్యాంక్ స్థానంలో కొత్తగా వాటర్ ట్యాంక్,చందపల్లి డబుల్ బెడ్ రూం ప్రాంతంలో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు చేస్తున్నామని తెలిపారు. రూ 62.50 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించామని,మరో 15 కోట్ల నిధులు మంజూరు చేయించానని తెలిపారు. వీటిని ప్రజల అవసరాలను గుర్తించి నిధులు కేటాయిస్తానని పేర్కొన్నారు.పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి రూ 77.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు.ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆధునీకరణ కోసం రూ 7.5 కోట్లు కేటాయించినట్లు వివరించారు.క్రీడల కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాని ఇందులో భాగంగా వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఇండోర్ బ్యాడ్మింటన్ షటిల్ స్టేడియం ఏర్పాటుకు డి ఎం ఎఫ్ టీ నుండి రూ 2.5 కోట్లు కేటాయించి పనులు చేపట్టినట్లు చెప్పారు. రూ.80 కోట్లతో పెద్దపల్లి బైపాస్ రోడ్డు బెండర్లు పూర్తి చేశామని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. బైపాస్ నిర్మాణానికి మరో 70 కోట్ల రూపాయలు అవసరం అని నిధులు మంజూరి చేయిస్తానని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిని విస్తరించి ఆధునీకరించామని చెప్పారు. 50 నుండి 100 పడకల విస్తరించి ఏంతటీఖ, సిటీ స్కాన్ లు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. బస్ డిపోకు 4ఎకరాల 32 గుంటలు కేటాయించి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.రాఘవాపూర్ కు 5 కిమీ దూరంలో 10 ఎకరాలు కేటాయించి రూ 80 కోట్లు మంజూరు చేశామని తెలిపారు.పట్టణంలోని శివారు ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం కృషి చేస్తున్నట్లు తెలిపారు.అధికార పార్టీ అభ్యర్థులనే కౌన్సిలర్లుగా గెలిపిస్తే అభివృద్ధి సాధ్యమన్నారు. అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కు సిట్ నోటీసుల పై కమాన్ పూర్ బీఆర్ఎస్ నేతల ఆగ్రహ జ్వల

## కాంగ్రెస్ సర్కార్ దిష్టిబొమ్మ దగ్ధం చేయకుండా

అడ్డుకున్న పోలీసులు

రాజకీయ కక్ష్యతోనే నోటీసులు

ఫోన్ ట్యాపింగ్ పేరుతో డ్రామాలు

ఎన్నికల హామీలు అమలు చేయలేని దుస్థితి

ప్రజలను దగా చేస్తున్న మోసకారి కాంగ్రెస్ సర్కార్

కాంగ్రెస్ సర్కార్ కు తగిన బుద్ధి చెప్పి తీరుతాం అంటూ

బీఆర్ఎస్ నాయకుల హెచ్చరిక

కమాన్ పూర్ మండల

బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 01,గాండీవం

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలో భాగంగానే సిట్ నోటీసులు జారీ చేసిందని పెద్దపల్లి జిల్లా ,కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ నాయకులు,శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా, మంథని నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అదేశాల మేరకు ఆదివారం కమాన్ పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం నుండి బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు ద్విచక్ర (బైక్) వాహనాలతో ర్యాలీని ప్రారంభించి పురవీధుల గుండా "కాంగ్రెస్ ప్రభుత్వానికి" వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ.పెద్దపల్లి – మంథని ప్రధాన రహదారి పై కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వరకు చేరుకుని అక్కడి నుండి తిరిగి పోలీసు స్టేషన్ దారి గుండా కమాన్ పూర్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు బీఆర్ఎస్ శ్రేణుల బైక్ ర్యాలీతో చేరుకున్నారు.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలతో హోరెత్తించారు.అనంతరం "కాంగ్రెస్ సర్కార్" దిష్టిబొమ్మను దహనం చేసేందుకు బీఆర్ఎస్ నాయకులు,శ్రేణులు కొందరు తీసుక వస్తుండగా అక్కడే బందోబస్తుగా ఉన్న ఎస్ ఐ కొట్టె ప్రసాద్ తో పాటు పోలీసులు హుటాహుటిన బీఆర్ఎస్ శ్రేణుల వద్దకు చేరుకుని అడ్డుకున్నారు."దిష్టి బొమ్మ" ను తగాల బెట్టవద్దని పోలీసులు వారించారు.ఈ నేపథ్యంలో ఒక వైపు పోలీసులు మరోవైపు బీఆర్ఎస్ శ్రేణుల మధ్య "దిష్టి బొమ్మ" ను లాక్కొనేందుకు పోటా పోటీ పడ్డారు. కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకుంది. ఎట్టకేలకు "కాంగ్రెస్ సర్కార్" దిష్టి బొమ్మను పోలీసులు లాక్కొని అక్కడి నుండి పోలీసు స్టేషన్ కు తరలించారు.అంతకు ముందు.బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలో భాగంగానే సిట్ పోలీసులు నోటీసులు జారీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నోటీసుల పేరుతో ఇబ్బందులు పెట్టాలని చూస్తే సహించేది లేదన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయలేక నోటీసుల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం గడుపుతుందని మండిపడ్డారు.ఆధారాలు లేని ఫోన్ ట్యాపింగ్ కేసులో





విచారణ పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మాయమాటలతో ప్రజలను దగా చేస్తున్న మోసకారి కాంగ్రెస్ సర్కార్ కు రానున్న కాలంలో తగిన బుద్ధి చెబుతామంటూ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాటికొండ శంకర్,కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, పెంచికల్ పేట్ సర్పంచ్ పల్లె మాధవి–నారాయణ, మాజీ ప్రజాప్రతినిధులు మేకల సంపత్ యాదవ్, గుర్రం లక్ష్మిమల్లు, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, చిందం తిరుపతి, కొండ వెంకటేష్, రాచకొండ చంద్రమౌళి, ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దండే కిషన్, కుందారపు సత్యం, చిగురు భూమయ్య, ఆకుల కుమార్, బీఆర్ఎస్ వార్డ్ సభ్యులు కొయ్యడ కుమార్, జంగిలి రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాచకొండ రవి, పులిపాక రాజలింగు, వరాల ఎల్లయ్య, పొన్నం నవీన్, బొల్లపల్లి శంకర్ గౌడ్, జాబు శ్రీనివాస్, మేకల ఎల్లయ్య, చొప్పరి తిరుపతి, ఎలాబోయిన రాంమూర్తి, ఆకనపల్లి సుధాకర్ గౌడ్, మహమ్మద్ మొకీద్, చిప్పకుర్తి శ్రీనివాస్, సిహెచ్. కుమార్, పులిపాక బాణయ్య, భూపెల్లి మల్లేష్, మట్ట శంకర్, తోట రాజ్ కుమార్, సేలంద్ర రమేష్, మానక ఓదెలు, బొడ్డుపల్లి సధి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీని వీడి కాంగ్రెస్లో చేరిన ఒకటవ వార్డు సభ్యుడు బిక్షపతి.

జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నిర్మల జగ్గారెడ్డి.

సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి,ఫిబ్రవరి 1 గాండీవం :

ఈరోజు వార్డ్ నెంబర్ 1 సంగారెడ్డి నుండి తెగును. బిక్షపతి బీజేపీ పార్టీని వీడి తూర్పు నిర్మల జగ్గారెడ్డి మరియు జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది, నిర్మల జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలు నచ్చి, సంగారెడ్డి అభివృద్ధికై తూర్పు జగ్గారెడ్డి మరియు నిర్మల జగ్గారెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి కి నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, రాబోవు రోజులలో కాంగ్రెస్ పార్టీ కి తప్ప మరే పార్టీకి భవిష్యత్తు లేదని తెలిసి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు తోపాజి అనంతకిషన్ గారు, బొంగుల రవి గారు, కిరణ్ గారు, నాయకులు కసిని విక్రాంత్, కౌన్సిలర్ అభ్యర్థి కే. కృష్ణ, అమీర్, తౌఫిక్, యాదుల్, విజయ్ మరియు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కక్ష సాధింపు రాజకీయాలు మానుకో రేవంత్ రెడ్డి

## పరిపాలన చేతకాక,(సిట్) అక్రమ కేసులు కబర్దార్ రేవంత్ రెడ్డి ప్రజలు అన్ని గమనిస్తున్నారు తగిన గుణపాఠం చెప్తారు...

(జిల్లా గాండీవం దినపత్రిక ఫిబ్రవరి 1 )



మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంజు జైపాల్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు మేరకు నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి నిరసన తెలిపిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలుమాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ... కేసీఆర్ ని ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని పాలన చేతగాక, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజల దృష్టి మళ్లించడానికి కేసీఆర్ పై రాజకీయ వేధింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.కేసీఆర్ జోలికి వస్తే రేవంత్ రెడ్డిని, ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొందపెట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉన్నది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మున్సిపాలిటీ నాయకులు, నాయకులు, బిఆర్ఎస్వి నాయకులు, యువత, సోషల్ మీడియా వారియర్స్, కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## వరికుంటపాడు మృతుల కుటుంబాలను పి ఎన్ యానాది మహానాడు సభ్యులు పరామర్శించి రైస్ బ్యాగులు నిత్యవసర సరుకులు అందజేశారు

(ఉదయగిరిగాండీవం దినపత్రిక ఫిబ్రవరి 1 )

తలపల రమేష్ 18 మేకల గణేష్ 18 ఇద్దరూ సజీవ దహనం కంది చేను పంట చుట్టూ కరెంటు వైర్లు చుట్టి 11 కేజీ వోల్టేజ్ కరెంటు ట్రాన్స్ఫారం నుంచి డైరెక్టర్ గా ఏ అనుమతులు ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకుండా నిర్లక్ష్యం అహంకారంతో మనుషులు నిత్యం తిరుగు ఆడే డొంక బాట రోడ్డు మార్గంలో కరెంటు సప్లై ఇచ్చి ఇద్దరు సజీవ దహనం రెండు కుటుంబాలు రోడ్డున పడ్డాయి మృతుల కుటుంబాలను పరామర్శించి రైస్ బ్యాగులు నిత్యవసర సరుకులు అందజేసి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పి ఎన్ యానాది మహానాడు కమిటీ సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు చౌటూరు శ్రీనయ్య రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొట్లూరు ఆలేష రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చలంచర్ల శీనమ్మ పాల్గొన్నారు రొంపి దొడ్ల ఎస్టి కాలనీ వరికుంటపాడు మండలం ఉదయగిరి నియోజకవర్గం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్



## కలియుగ ప్రత్యక్ష దైవం, విశ్వ గురు, దత్త అవధూత, భగవాన్ శ్రీ.శ్రీ.శ్రీ రామదూత స్వామి ఆశీస్సులతో భగవాన్ వేణు దత్తాత్రేయ స్వామి పాదా పూజా కార్యక్రమంలో పాల్గొన్న

(కుత్బుల్లాపూర్ గాండీవం దినపత్రిక ఫిబ్రవరి1)

మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ మియాపూర్ నరేన్ కన్వెన్షన్ లో కలియుగ ప్రత్యక్ష దైవం విశ్వగురు, దత్త అవధూత భగవాన్ శ్రీశ్రీశ్రీ రామదూత స్వామివారి ఆశీస్సులతో, భగవాన్ శ్రీ వేణు దత్తాత్రేయ స్వామి పాదపూజ తో పాటు, అష్టలక్ష్మి సిద్ధి మహాయాగ సహిత గురు పాద పుష్పార్చన, కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు...అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ భక్త అవధూత విశ్వగురు, భగవాన్ శ్రీశ్రీశ్రీ రామదూత స్వామివారి ఆశీస్సులతో పాటు భగవాన్ దత్తాత్రేయ స్వామి వారి ఆశీస్సులు, స్వామివారు కృపా,కటాక్షాలు,ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆ స్వామి వారి సేవలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ఆ స్వామివారి ప్రాంగణమంతా భక్తి శ్రద్ధలతో శుభమయంగా సంతరించుకుంది...ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.



## వాల్గోండ తండాలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన సర్పంచ్

మల్లాపూర్, ఫిబ్రవరి 1,గాండీవం:

మల్లాపూర్ మండలం వాల్గోండ తండాలో ఆదివారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ ధరంసోత్ సురేందర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే లక్ష్యంతో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. ప్రతి మహిళకు చీర అందించాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వాల్గోండ తండా ఉప సర్పంచ్ శ్రీనివాస్ నాయిక్ మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటివి మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నారని, మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్గోండ ఉప సర్పంచ్ పనాస స్వామి, తండా వార్డు మెంబర్లు తిరుపతి, గుగ్లావత్ కమల, వీఓ అధ్యక్షురాలు దుబాక రాధ, విఓఏ బొర్రగల్ల శ్రీనివాస్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



**కెసిఆర్ గారిని టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మ గౌరవాన్ని టచ్ చేయడమేనని సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ అన్నారు.**

సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి 1 గాండీవం :

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారికి సెట్ నోటీసులు ఇవ్వడాన్ని. వ్యతిరేకిస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు...సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి నల్ల బ్యాచిలు ధరించి నల్ల కడువాలతో ర్యాలీగా వెళ్లి కొత్త భాషను వద్ద రాస్తారోకో నిర్వహించారు...ప్రభుత్వానికి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ .. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు..సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ దిష్టి బొమ్మ దానానికి ఎక్కించగా పోలీసులు అడ్డుకున్నారు... పోలీసులు బిఆర్ఎస్ శ్రేణుల మధ్య స్వల్ప తోపులాట నెలకొంది...

**ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ...**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారు...దేశంలోనే కాదు ప్రపంచంలో కెసిఆర్ పేరు మారుమూలగుతే ఓటుకు నోటు కేసులో ఇరుక్కున్న రేవంత్ రెడ్డి కక్షపూరితంగా కెసిఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం...60 లక్షల మంది కార్యకర్తలు, నాలుగు కోట్ల మంది ప్రజా ఆశీస్సులు కేసీఆర్ కు ఉన్నాయి .. రాజకీయంగా రేవంత్ రెడ్డిని బొంద పెడితే పాతాళానికి పోవడం ఖాయం ...రేవంత్ రెడ్డి సర్కార్ మూర్ఖమైన రాజకీయ తీరును ప్రజలందరూ గమనిస్తున్నారు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడం ఖాయం ఇది చట్టపరమైన విచారణ కాదు ఇదే ముమ్మాటికి రాజకీయ సాధింపు చర్య...రేవంత్ రెడ్డి గారు అధికారం శాశ్వతం కాదు అహంకారం అంతకంటే శాశ్వతం కాదు. మీలాంటి ఎందరో నియంతలు కాలగర్భంలో కలిసిపోయారు కేసీఆర్ గారు...సింగరేణి బొగ్గు కుంకు భవనంలో బావమరిది అక్రమాలు సోలార్ టెండర్ స్టాంప్ మరకల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి ఈ సీట్ నోటీసుల డ్రామా.. ఆరు గ్యారెంటీలు అమలు చేతకాక ప్రజల కడుపు నింపడం చేతకాక అటెన్షన్ డైవర్షన్ పాలిటెక్ చేస్తున్నారు...కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ టీఎన్జీవోస్, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, డా. శ్రీహరి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, షేక్ రషీద్ , మల్ల గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి గాండీవం న్యూస్



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 దృష్ట్యా ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## సదాశివపేట్ 21 వ వార్డు సిపిఎం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వీణ ఖయ్యూం ను గెలిపించాలని భగత్ సింగ్ నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం

గాండీవం సదాశివపేట ప్రతినిధి :01- 02-26

సదాశివపేట్ 21 వ వార్డు సిపిఎం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వీణ ఖయ్యూం ను గెలిపించాలని భగత్ సింగ్ నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజ్ గారు సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ సిపిఎం పార్టీ ఏరియా కమిటీ సభ్యులు అనిల్ వార్డు సభ్యులు....ఈరో సదాశివపేట్ 21 వ వార్డు సిపిఎం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వీణ ఖయ్యూం ను గెలిపించాలని భగత్ సింగ్ నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజ్ గారు సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ సిపిఎం పార్టీ ఏరియా కమిటీ సభ్యులు అనిల్ వార్డు సభ్యులు....



## నర్సాపూర్ పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పై జారీ చేసిన విచారణ నోటీసులను ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా...

మెదక్ జిల్లా, ప్రతినిధి,ఫిబ్రవరి 2 గాండీవం

ఈ ధర్నా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి చౌరస్తా వరకు కొనసాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని సమర్థవంతంగా పాలించిన కేసీఆర్ గారిని విచారణకు పిలవడం అనవసరమని అన్నారు.చట్ట ప్రకారం కేసీఆర్ నివాసానికి వెళ్లి విచారణ జరపాల్సి ఉండగా, ప్రస్తుత ప్రభుత్వం రాజకీయ కక్షతో వ్యవహరిస్తోందని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అనుకూలంగా కొందరు అధికారులు పని చేస్తూ, కేసీఆర్ గారిని అవమానించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని గుర్తు చేశారు. రానున్న రెండేళ్లలో మళ్లీ కేసీఆర్ గారి నాయకత్వంలోనే ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు.






## బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్..

తమ వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే తప్పుడు కేసులతో హడావిడి..

విచారణ పేరుతో కెసీఆర్ పై బురదజల్లి రేవంత్ రాక్షసానందం..

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ను బొందపెట్టడం ఖాయం..

మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి..

సదాశివపేట టౌన్ :ఫిబ్రవరి 2 గాండీవం

ప్రజలకు అమలు కాని హామీలు ఇచ్చి నిండా ముంచిన రేవంత్ సర్కార్ మరొకపక్క అడ్డగోలు అవినీతి కుంభకోణాలకు పాల్పడుతూ తమ బండారం బయటపడుతుందని ఉద్దేశంతోనే కెసిఆర్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి ఆరోపించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సిట్ విచారణకు పిలవడానికి వ్యతిరేకిస్తూ టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు సదాశివపేటలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు, ఇప్పుడు విచారణల పేరుతో కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన కక్షసాధింపు చర్య అని విమర్శించారు. పదేళ్ల పాలనలో అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందిన కేసీఆర్ ను తప్పుడు కేసులతో, బెదిరింపులతో ప్రజల గుండెల్లో నుంచి తొలగించలేరని స్పష్టం చేశారు. కేసీఆర్ ను కేసులు, విచారణల పేరుతో ఇబ్బంది పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షసానందం పొందుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ గుండెల్లో పదిలమైన స్థానం సంపాదించుకున్న కేసీఆర్ ను ఇబ్బందులకు గురిచేస్తే తెలంగాణ ప్రజానీకం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై చేస్తున్న అరాచకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట నాయకులు చింత సాయి, సఫందేవ్, చీల మల్లన్న, అంజయ్య సెట్ ముఖ్య నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు



## సంగారెడ్డి పట్టణంలోని 7 వార్డు అభ్యర్థి శరత్ యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టిన

### బి ఆర్ ఎస్ అభ్యర్థి శరత్ యాదవ్.

సంగారెడ్డి జిల్లా,ప్రతినిధి, ఫిబ్రవరి 1 గాండీవం :

సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుండి కొత్త బస్టాండ్ వరకు టిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన సంగారెడ్డి మున్సిపల్ పట్టణ వార్డు 7 వార్డు కల్వకుంట శరత్ యాదవ్ ఆధ్వర్యంలో భి ఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన గొప్ప మహనీయుడు తెలంగాణ జాతిపిత కెసిఆర్ గారిని తిట్టడానికి నోటీసులు ఇవ్వడానికి వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన శరత్ యాదవ్ నర్సింగ్ రావు టిఆర్ఎస్ కార్యకర్తలు గత పది సంవత్సరాలుగా తెలంగాణ అని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లిన కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాడని రేవంత్ ప్రభుత్వంలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మళ్ళీ కేసిఆర్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని శరత్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు సభ్యులు టిఆర్ఎస్ నాయకులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.





ప్రజల సమస్యలపై గాండీవం



# జూలపల్లిలో 'మంగళవారం' సందడి ఫిబ్రవరి 3 నుండి వారసంత ప్రారంభం

## సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 01,గాండీవం**

పెద్దపల్లి జిల్లా,కమాన్ పూర్ మండలం,జూలపల్లి గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేరబోతోంది.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ,జూలపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం కీలక నిర్ణయం తీసుకుంది.ఫిబ్రవరి 3 (మంగళవారం) నుండి గ్రామంలో ప్రతి వారం 'వారసంత'నిర్వహించనున్నట్లు సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ అధికారికంగా ప్రకటించారు.ఘనంగా ఆహ్వాన పత్రిక విడుదల ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వారసంత ఆహ్వాన పత్రికను సర్పంచ్,ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు కలిసి విడుదల చేశారు.

**ఈ సందర్భంగా సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ మాట్లాడుతూ**

గ్రామ అభివృద్ధిలో ఇదొక కీలక అడుగు అని,ప్రజలకు నిత్యావసరాలు,తాజా కూరగాయలు స్థానికంగానే అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ సంతను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యాపారస్తులకు ఎలాంటి రుసుము లేవు చిరు వ్యాపారస్తులను ప్రోత్సహించేందుకు పంచాయతీ పాలకవర్గం కీలక నిర్ణయం తీసుకుంది.ఈ సంతలో వ్యాపారం చేసుకునే వారు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.అంతేకాకుండా, సంతకు వచ్చే రైతులకు,మహిళలకు మరియు వ్యాపారస్తులకు ఇబ్బంది కలగకుండా లైటింగ్



సౌకర్యంతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించనున్నట్లు వెల్లడించారు.వారసంతను జూలపల్లిలోని ద్వారకానగర్, పాత పోస్టాఫీస్ కూడలి,పెద్ద చెరువు సంధి వద్ద నిర్వహించనున్నారు.జూలపల్లి గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు, తోపుడుబండ్ల వారు మరియు చిరు వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్,ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్,వార్డు సభ్యులు ఇరుగురాల రమేష్,ఇరుగురాల రాజు,ఇరుగురాల జీవనజ్యోతి,సాగర్ల సౌజన్య,సంతోష్ కుమార్ సొప్పరి,బండి శంకర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి దృష్ట్యా ప్రజావాణి రద్దు

## జిల్లా కలెక్టర్ రాజార్షి షా

**(ఆదిలాబాద్ జిల్లా గాండీవం దినపత్రిక ఫిబ్రవరి 1)**



జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్షన్ కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం నిలిపివేస్తామని, కోడ్ ముగిసిన వెంటనే యథావిధిగా తిరిగి నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# సమాజ సేవే ధ్యేయంగా, నిత్యం ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తున్న వీణ ఫౌండేషన్ కు గద్దర్ స్ఫూర్తి పురస్కారాలు కార్యక్రమంలో ప్రతిష్టాత్మక అవార్డు అందజేయబడింది.

**(సంగారెడ్డి జిల్లా గాండీవం దినపత్రిక ఫిబ్రవరి 1 ):-**

పటాన్చెరువు నియోజకవర్గం సామాజిక మార్పు కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రజాగాయకుడు గద్దర్ గారి జయంతి సందర్భంగా, హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయంలో గద్దర్ గారి స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వీణ= ఫౌండేషన్ సేవలను గుర్తించి ఈ గౌరవం లభించడం జరిగింది.ఈ అవార్డు ప్రధానం కార్యక్రమంలో గద్దర్ గారి కూతురు, తెలంగాణ సాంస్కృతిక సంఘం అధ్యక్షురాలు మరియు చైర్మన్ వెన్నెల గారు వీణ= ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు.అనాథల అంత్యక్రియలు, పేదల సహాయం, వైద్య సేవలు, అత్యవసర సహాయ కార్యక్రమాలు వంటి అనేక సేవా కార్యక్రమాలతో సమాజంలో విశేషమైన గుర్తింపు పొందుతున్న వీణ= ఫౌండేషన్‌కు ఇది మరో మైలురాయి.ఇలాంటి పురస్కారాలు మరింత సేవ చేయడానికి ప్రేరణగా నిలుస్తాయి. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజల మధ్య మా జీవితాంతం ముందు ఉండి ప్రజలకు సేవ అందిస్తామని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం.



# భక్తులకు మూడు రోజులుగా ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీ

## ఎమ్మెల్యే మక్కాన్సింగ్ చే ప్రారంభం

**ద్వారక నగర్ ఫిబ్రవరి 01 గాండీవం**

మినీ మేడారం గా పిలువబడే గోదావరిఖని సమ్మక్క సారక్క జాతర సందర్భంగా భక్తులు సౌకర్యార్థం సంఘం స్టీల్, నోబుల్ బిసాన్ టీ మీ స్టీల్ సంస్థ గత మూడు రోజులుగా నిరంతరాయంగా ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీ చేస్తుందని సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ వై పి అజయ్ తెలిపారు , బుధవారం మినీ మేడారమ సమ్మక్క సారలమ్మ జాతరులు ఎర్పాటు చూసిన ఉచిత మినరల్ వాటర్ పంపిణీ రామగుండం శాసనం సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కన్ సాంగ్,మాజీ ఫ్లోర్ లీడర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మహంకాళి స్వామి చేత ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సంఘం స్టీల్, బోసాన్ స్టీల్ చేస్తున సమస్త సేవలను కొనియాడారు. ఈ సేవలను వినియోగించాలని భక్తులని కోరారు అదేవిధంగా కంపెనీ డి జి ఎం వై పి అజయ్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో సంఘం స్టీల్, నోబుల్ బిసాన్ టీ మీ టీ డీలర్ ల ఆదేశాలు తో జాతర కు ఈ ప్రాంతం నలుమూల వచ్చిన వేలాది భక్తుల దాహార్తిని తీర్చాలనే ఉద్దేశంతో ఈ ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఇది జనవరి 27 నుండి 31 వరకు ఉంటుంది అని అన్నారు. అదేవిదంగా తెలంగాణ రాష్ట్రంలో విస్తృతంగా వ్యాపారం నిర్వహిస్తున్నా సంస్థగా సమాజంలో భాగస్వామ్యం కావడం తమ భాద్యతగా భావిస్తున్నామని భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవ కార్యక్రమాలు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధికారులు ,సోషల్ వర్కర్ అరెంద రాజా గోపాల్, సహకరించిన ఆలయ ఈఓ చైర్మన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# కామ్రేడ్ మట్టూరి దంపతుల ప్రధమ వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న

## టి జి ఐ డి సి చైర్మన్ మువ్వా

**కల్లూరు గాండీవం దినపత్రిక ఫిబ్రవరి 1 :**

మండలం లోని లింగాల గ్రామం లో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ మట్టూరి భద్రయ్య గారు మరియు వారి భార్య సీత రత్నం గారి ప్రధమ వర్ధంతి కార్యక్రమం లో పాల్గొని, వారికి ఘన నివాళులు అర్పించిన టి జి ఐ డి సి ఛైర్మెన్ మువ్వా విజయబాబు గారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా గారి అభిమానులు పాల్గొనడం జరిగింది.




# తెలంగాణ తెచ్చిన నాయకుడిపై కక్ష సాధింపుకు రేవంత్ ప్రభుత్వం దిగజారింది

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం

**నాగర్ కర్నూల్ జిల్లా స్టాపర్ ఫిబ్రవరి 1 గాండీవం**

నాగర్ కర్నూలు జిల్లా వెల్దండా మండల కేంద్రంలో మాట్లాడిన, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సిట్ విచారణ పేరిట బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై వేధింపులు అత్యంత దుర్మార్గమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సాధించిన నాయకుడిపై రాజకీయ కక్షతో చర్యలు అప్రజాస్వామికమని మండిపడ్డారు.కేసీఆర్ సిట్‌కు హాజరుకానున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలు భగ్గుమన్నారు. రేవంత్ దిష్టిబొమ్మలు తగలబెట్టి, బైక్ ర్యాలీలు చేసి ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నిరసనలు చేశారు."తెలంగాణ కోసం జీవితం అర్పించిన కేసీఆర్‌పై వేధింపులు ప్రజల మనోభావాలను అవమానం. ప్రజా సమస్యలు పక్కనపెట్టి ప్రతిపక్షాలను అణచివేయడం రేవంత్ లక్ష్యం" అని గోలి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం ఇలాంటి చర్యలు చరిత్రలో చెడ్డ ఉదాహరణగా మిగుస్తాయని హెచ్చరించారు.బీఆర్ఎస్, తెలంగాణ ప్రజలు కేసీఆర్‌పై అన్యాయాలు చూసి ఊరుకోరు. ఇది ఆత్మగౌరవ పోరాటమని, అవసరమైతే ఉద్యమాలకు సిద్ధమని గట్టిగా చెప్పారు. రేవంత్ ప్రభుత్వం వైఖరి మార్చకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, నాగులు నాయక్, అంజి నాయక్, సునీత ఆనంద్, హన్మంతు, లింగం, అల్వాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ 1ర్ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి మట్టా ప్రసాద్ ఏర్పాటు చేసినటువంటి డోర్ టు డోర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన

## టి జి ఐ డి సి చైర్మన్ మువ్వా, ఎమ్మెల్యే డా.మట్టా.రాగమయి దయానంద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్

**సత్తుపల్లి గాండీవం దినపత్రిక ఫిబ్రవరి 1 :**

పట్టణంలోని గుడిపాడు కాంగ్రెస్ పార్టీ 1ర్ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి మట్టా ప్రసాద్ వార్డు గుడిపాడు రోడ్ నుండి సుమారు 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లోకి కండువా కప్పి ఆహ్వానించిన...మీూా రాగమయి మువ్వా విజయబాబు , డాక్టర్ మట్టా దయానంద్ . అనంతరం డోర్ టు డోర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన లి+×ణజ చైర్మన్ మువ్వా విజయబాబు , ఎమ్మెల్యే డా.మట్టా.రాగమయి దయానంద్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి పథకాలను గురించి ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ బలపరిచినటువంటి మట్టా ప్రసాద్ అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొని ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి టౌన్ పార్టీ అధ్యక్షులు గాది చెన్నారావు , కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా, మట్టా అభిమానులు పాల్గొనడం జరిగింది.



# పేదలకు అందని ద్రాక్షలా కేంద్ర బడ్జెట్ వేతన జీవులకు లభించని ఆదాయ పన్ను ఊరట

**(హైదరాబాద్ గాండీవం దినపత్రిక ఫిబ్రవరి 1)**



తెలంగాణ రాష్ట్ర అవసరాలకు చోటు దక్కని కేంద్రబడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేలా... నిర్మలమ్మ పద్దు యువత, మహిళలు, సాగు రంగాలను పట్టించుకోని కేంద్రం ఎలక్ట్రిక్ వాహనాలు, ఉపాధి హామీని గాలికొదిలేసిన మోడీ సర్కార్ రోజువారీగా చిన్న ఉద్యోగాలు చేసే మధ్యతరగతి ప్రజలు ఆదాయపన్నుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అవన్నీ అడిఆశలు అయ్యాయని మండిపడ్డారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్న లక్ష్మారెడ్డి.ఐటీ రిటర్న్స్ ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా మార్పులు చేస్తారని వేతన జీవులు ఆశపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వీబీ జీరామ్ జీకి భారీగా నిధులు కేటాయిస్తారని భావించామని తెలిపారు. కనీసం పేదలకు రోజువారీ కూలీలను సైతం పెంచలేదని.... రాష్ట్రాలపై పెనుభారం మోపారని కిచ్చెన్న తెలిపారు.కార్పొరేట్ వ్యవస్థలకు మేలు చేసేలా.. హైటెక్ బడ్జెట్ తప్పా... పేదల సంక్షేమానికి ఏమాత్రం బడ్జెట్ లో సరైన కేటాయింపులు చేయలేదని విమర్శించారు.తెలంగాణకు రైల్వే లైన్లు, కోచ్ ఫ్యాక్టరీ, విమానాశ్రయాల అభివృద్ధి, భారత్ ఫ్యూచర్ సిటీ, మెట్రో కారిడార్, నిరుద్యోగం రూపు మాపేందుకు, ఉద్యోగ, ఉపాధి మార్గాలు, కొత్త జాతీయ రహదారులకు బడ్జెట్ లో ఏమాత్రం కేటాయింపులు లేకపోవటం కాంగ్రెస్ ప్రభుత్వంపై వివక్ష చూపిందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పై కిచ్చెన్నగారు మండిపడ్డారు.యువత, మహిళ సంస్కరణలను ఎన్డీఏ ప్రభుత్వం విస్మరించిందని లక్ష్మారెడ్డి ఆరోపించారు.తెలుగింటి ఆడపడుచు...9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టినా అంకెల గారడీ తప్పా... పేద, మధ్య తరగతి, రైతు, మహిళలకు ఒరిగింది ఏమీ లేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా కేంద్రబడ్జెట్ లో ఎలాంటి చర్యలు తీసుకోలేదని లక్ష్మారెడ్డి కిచ్చెన్న విమర్శించారు.

# సిట్ విచారణ పేరుతో కెసిఆర్ పై రాజకీయ వేధింపులు.

**ఇల్లంతకుంట, ఫిబ్రవరి 1, గాండీవం:**

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మాజీ ముఖ్యమంత్రి , బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ కి ఫోన్ ట్యాపింగ్ కేసు లో సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణను తెచ్చి గత పది సంవత్సరాలలో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకుపోయిన, ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన కేసీఆర్ సిట్ నోటీసులు ఇవ్వడం ఆయనను అవమానపరచడమే అని అన్నారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు మాట్లాడుతూ తెలంగాణ సాధించినందు కా నోటీసులు? సాధించిన తెలంగాణ ను అభివృద్ధి చేసినందుకా నోటీసులు ?సంక్షేమ పథకాలు గడప గడపకు చేర్చినందుకు నోటీసులా? రైతుబంధు ఇచ్చినందుకు నోటీసులా?ప్రాజెక్టు లు కట్టి నీళ్లు ఇచ్చినందుకు నోటీసులా? అని తీవ్రస్థాయిలో ధ్వజం ఎత్తారు.మున్సిపాలిటీ ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో సాధారణ ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్న పరిస్థితుల్లో వారి దృష్టి మరల్చడానికే సిట్ పేరుతో నోటీసులిస్తూ విచారణ కు పిలవడం కేవలం రేవంత్ రెడ్డి కక్షపూరిత ధోరణికి నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, మాజీ పాక్స్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, నాయకులు పట్నం శ్రీనివాస్, కముటం రాములు,వికృతి లక్ష్మారెడ్డి సావనపల్లి అనిల్,కెవిఎన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ అరె కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ లు సాదుల్, ప్రశాంత్, మాజీ ఏఎంసి డైరెక్టర్ రాగటి రమేష్,ఉపసర్పంచ్ బండారి నరేష్, నాయకులు , కొట్టేవెంకన్న, తిరుపతిరెడ్డి,మల్యాల శేఖర్, తోడేటిసతీష్,నవీన్, రాజేందర్ ,బర్ల రమేష్ నాయకులు పండుగ వేణు, చిలువేరీ బాలాజీ, కృష్ణా రెడ్డి, తిరుపతి రెడ్డి, దమ్మని మధు, చదువల పర్శరాము,కదురు శేఖర్, బండారి మహేష్, ఆకుల తిరుపతి, మల్లేశం, దయ్యాల మధు, గుండా అనిల్, ప్రేమ్, జంగిటి ప్రశాంత్, ఒగ్గు రామకృష్ణ, ప్రణయ్, స్వామి ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# సంగారెడ్డి పట్టణంలోని 28 వార్డు అభ్యర్థి స్వప్న వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టిన

## బి ఆర్ ఎస్ అభ్యర్థి స్వప్న వెంకటేష్ గౌడ్

**సంగారెడ్డి జిల్లా,ప్రతినిధి,ఫిబ్రవరి 1 గాండీవం :**

సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుండి కొత్త బస్టాండ్ వరకు భిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన సంగారెడ్డి మున్సిపల్ పట్టణ 28 వార్డు అభ్యర్థి స్వప్న ఆధ్వర్యంలో భి ఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన గొప్ప మహనీయుడు తెలంగాణ జాతిపిత కెసిఆర్ గారిని తిట్టడానికి నోటీసులు ఇవ్వడానికి వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన సప్న వెంకటేష్ గౌడ్ పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, భిఆర్ఎస్ కార్యకర్తలు గత పది సంవత్సరాలుగా తెలంగాణ అని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లిన కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాడని రేవంత్ ప్రభుత్వంలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మళ్ళీ కేసిఆర్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని శరత్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంల 28 వార్డు సభ్యులు టిఆర్ఎస్ నాయకులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.





# పౌర్ణమి పర్వదినం ప్రత్యేక పల్లకి సేవ..

## స్వామి వారికి ముడుపు సమర్పణ

## ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ

**జగిత్యాల ప్రతినిధి పిబ్రవరి 01,గాండీవం:**

జగిత్యాల పట్టణం చింతకుంటలోని ఆదివారం భానువాసరే మాఘ మాసం శుక్ల పక్షం పౌర్ణమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించరు.సూర్య భగవానుని విశిష్టత గూర్చి వారు మాట్లాడారు.ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని సూర్యునికి అంకితమైన పవిత్రమైన రోజుని ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని అన్నారు. తదియపర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగిందిని అన్నారు.అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేసి సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు.ఈ కార్యక్రమములో సత్సంగ సంధాన కర్తలు పెద్ది శ్రీనివాస్, భారతాల రాజసాగర్, ఎలిమిల్ల సత్యనారాయణ,బీరెల్లి సత్యనారాయణ ,ప్రవీణ్, విజయకుమార్, వేల్పుల స్వామి, సదాశివ్, తిరుపతి,మాతలు,భక్తులు అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# నర్సాపూర్ గడ్డపై కాషాయం జండా ఎగురవేస్తాం

## 13 వ వార్డు కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్

**నర్సాపూర్1 ఫిబ్రవరి (గాండీవం)**

నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో 13వ వార్డులో ఆదివారం నాడు ప్రచారంలో భాగంగా బుచ్చేష్ యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి సంవత్సరాలు గడిచిన ఏడ ఏడిసిన గొంగడి ఆడనే ఉన్నట్టుగా వార్డు దుస్థితి కూడా అలాగే ఏర్పడిందని అన్నారు. అంతేగాకుండా ప్రజలకు మరొకసారి గుర్తు చేయడము ఏమిటంటే .టిఆర్ఎస్ .కాంగ్రెస్ బూటకపు మాటలు వినకుండా బీజేపీ కి ఓటు వేసి అభివృద్ధి బాటలో నడుస్తామని అన్నారు.ఈ వార్డులో ఏ సమస్యలున్నా తీర్చిదిద్దామని హామీ ఇస్తున్న.ఈ ప్రచార కార్యక్రమంలో .జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ మాజీ కౌన్సిలర్ గోడ రాజేందర్ సంఘసాని సురేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# కెసిఆర్‌పై ప్రభుత్వం రాజకీయ కక్షతో వ్యవహరిస్తోంది:

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**నాగర్ కర్నూలు జిల్లా స్టాపర్ ఫిబ్రవరి 1 గాండీవం**

నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీకి నిరసన సభ చేపట్టారు. పాలమూరు చౌరస్తా నుంచి హైదరాబాద్ చౌరస్తా, శివాజీ చౌక్ గుండా మళ్లీ పాలమూరు చౌరస్తాకు చేరుకున్న ఈ ర్యాలీలో వేలాది మంది పాల్గొన్నారు.సీటు విచారణ పేరిట జారీ చేసిన నోటీసులు, ముందు టెలిఫోన్ ట్రైపింగ్ పేరిట కట్టుకథలు చెప్పిన ప్రభుత్వం రాజకీయ కక్షతో కెసిఆర్‌పై వ్యవహరిస్తోందని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆరోపించారు. తెలంగాణ వ్యాప్తంగా 12,700 గ్రామ పంచాయతీలు, 130 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో లక్షలాది మంది ఇలాంటి నిరసనలు చేపట్టారని, అదేవిధంగా కల్వకుర్తి, ఆమనగల్, మాడుగుల, తలకొండపల్లి చారగొండ లో కూడా జరిగాయని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీలు ఇచ్చి తెలంగాణ మొత్తాన్ని మోసం చేసిందని, ఎన్నికల మేనిఫెస్టోను లెక్క చేయకుండా రాష్ట్రాన్ని అధోగతికి నడిపిస్తోందని జైపాల్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా గూడూరి ప్రవీణ్

- 11 ఓట్ల మెజారిటీతో స్పష్టమైన గెలుపు
- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అధ్యక్ష ఎన్నికలు
- ముగ్గురు అభ్యర్థుల మధ్య హోరాహోరీ పోటీ
- చదువు, చైతన్యం, సంఘటనం మార్గమే కార్యాచరణ

**గజ్వేల్, ఫిబ్రవరి 01, గాండీవం:**

ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ లో అంబేద్కర్ ఆశయాలను గ్రామస్థాయిలో అమలు చేయడమే లక్ష్యంగా అంబేద్కర్ సంఘాన్ని క్రమబద్ధంగా నడిపిస్తానని నూతన అధ్యక్షుడు గూడూరి ప్రవీణ్ తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 8వ వార్డు ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ లోని ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అంబేద్కర్ సంఘం అధ్యక్ష ఎన్నికల్లో గూడూరి ప్రవీణ్ 11 ఓట్ల మెజారిటీతో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవికి ముగ్గురు అభ్యర్థులు పోటీ చేయగా, వారి మధ్య హోరాహోరీ పోటీ జరగగా సంఘ సభ్యుల మెజారిటీ మద్దతు ప్రవీణ్‌కు లభించింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం, పూలమాలలు వేసి జై భీమ్ నినాదాలతో అంబేద్కర్ వారసులు, వార్డు లోని యువకులు టపాకాయలు కాల్చుతూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ... అంబేద్కర్ సూచించిన చదువు, చైతన్యం, సంఘటనం మార్గమే అంబేద్కర్



సంఘానికి కార్యాచరణ. యువతలో అవగాహన పెంచి, హక్కుల సాధన కోసం సంఘటితంగా పనిచేస్తాం అని తెలిపారు. గ్రామంలో సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంలో అంబేద్కర్ సంఘం క్రియాశీల పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. సంఘ కార్యకలాపాలు క్రమబద్ధంగా కొనసాగుతూ గ్రామాభివృద్ధికి తోడ్పడేలా కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. ప్రవీణ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడంతో అంబేద్కర్ సంఘం కార్యకలాపాలకు స్పష్టమైన దిశ ఏర్పడిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. యువత ఆధారిత కార్యాచరణకు ప్రాధాన్యం పెరుగుతూ, సంఘం మరింత చురుగ్గా పనిచేయనున్నదన్న అంచనా గ్రామస్థాయిలో కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ అంబేద్కర్ అధ్యక్షులు, పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫర్ స్టార్.. బదిలీలే ఆయనకు బహుమతులు..

18 ఏళ్లలో 30 సార్లు.. వ్యవస్థను వణికించిన నిజాయితీ..

- ఖాకీ నిబద్ధతకు 'ట్రాన్స్‌ఫర్' పరీక్ష..

తగ్గని పౌరుషం.. లొంగని శ్రీరామ్..

రాజీపడితే కుర్చీ.. ధర్మం కోసం నిలబడితే బదిలీ..ఇదీ అధికారి శ్రీరామ్ ప్రస్థానం..

వ్యవస్థతో యుద్ధం.. 30 సార్లు స్థానచలనం

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి 2 గాండీవం :**



కొందరు అధికారులు ఏళ్ళ తరబడి ఒకే చోట తిష్టవేసేందుకు రాజకీయ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. కానీ, శ్రీరామ్ అనే పేరు వింటే ఆ వ్యవస్థే భయపడుతుంది. ఎందుకంటే ఆయన నిఘంటువులో రాజీ అనే పదానికి చోటు లేదు. 18 ఏళ్ళ సుదీర్ఘ పోలీస్ సర్వీసులో ఏకంగా 30 సార్లు బదిలీ కావడం అనేది భారత పోలీస్ చరిత్రలోనే ఒక **అరుదైన, ఆశ్చర్యకరమైన విషయం..** 2007లో ముదిగుబ్బలో ఎస్ఐగా ప్రస్థానాన్ని ప్రారంభించిన శ్రీరామ్ అడుగు పెట్టిన ప్రతి చోటా చట్టాన్ని కాపాడటమే తన ధర్మంగా భావించారు. రాజకీయ ఒత్తిళ్ళను పట్టించుకోకుండా, అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే ఆయన చేసిన నేరం.. అందుకే కేవలం 40 రోజులకే బదిలీ అయిన సందర్భాలు కూడా ఆయన కెరీర్‌లో ఉన్నాయి. కందుకూరు, పుట్టపర్తి, రాయదుర్గం, తాజాగా ప్రొద్దుటూరు.. ఇలా ఊర్లు మారాయి, కానీ ఆయన ధరించిన ఖాకీ డ్రెస్ విలువ మాత్రం మసకబారలేదు..

**కుటుంబానికి దూరం.. ధర్మానికి దగ్గర..**

బదిలీ అంటే కేవలం ఒక ఊరు మారడం కాదు, కుటుంబం మొత్తం అతలాకుతలం అవ్వడం. 18 ఏళ్లలో 30 సార్లు సామాన్లు సర్దుకోవడం అంటే ఒక మనిషి ఎంతటి మానసిక ధైర్యాన్ని కలిగి ఉండాలి.. వ్యక్తిగత సుఖాల కంటే వృత్తి ధర్మానికే ఆయన పెద్దపీట వేశారు. అందుకే ప్రజల దృష్టిలో ఆయన ట్రాన్స్‌ఫర్ స్టార్ "నిజాయితీగా ఉండటం కష్టమే కావచ్చు.. కానీ అది ఇచ్చే ఆత్మతృప్తి వెలకట్టలేనిదని శ్రీరామ్ పయనం నిరూపిస్తోంది. అధికారం ముందు తలవంచని ఇలాంటి అధికారులు ఉన్నంత కాలమే సామాన్యుడికి న్యాయంపై నమ్మకం ఉంటుంది. కుర్చీలు మారినా, ప్రాంతాలు మారినా.. శ్రీరామ్ లాంటి 'రియల్ స్టార్'ల సంకల్పం ఎప్పటికీ మారదు.

# కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి అన్యాయమే !!

## ఆకుల ప్రభాకర్, ఎస్ జీ టిజిల్లా అధ్యక్షులు...

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి,ఫిబ్రవరి 2 గాండీవం :**



.ప్రతీ కేంద్ర బడ్జెట్‌లోనూ విద్యా రంగానికి అన్యాయం జరుగుతున్నది. గత దశాబ్ద కాలంగా విద్యా రంగానికి కేటాయింపులు తగినమొత్తంలో జరగటం లేదు. ఈ సంవత్సరం 53.5 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యకు కేటాయించిన నిధులు కేవలం 1,39,289 కోట్లు. ఇది మొత్తం బడ్జెట్లో 2.6 శాతం మాత్రమే! ఈ నిధులు పెరిగినట్లు కనిపించినప్పటికీ మొత్తం బడ్జెట్ లో శాతంలో పెరుగుదల లేదు. గత సంవత్సరం బడ్జెట్ 48,21,000,ల కోట్లు కాగా విద్యకు కేటాయించింది 1,28,628 కోట్లు, మొత్తం బడ్జెట్ లో 2.6 శాతం మాత్రమే. విద్యా రంగానికి ఇంకా నిధులు కేటాయించి ఉంటే బాగుండేది.

# వెల్జల్‌లో మృతురాలి కుటుంబానికి నాయకులు ఆర్థిక సహాయం

**నాగర్ కర్నూలు జిల్లా స్టాపర్ ఫిబ్రవరి 1 గాండీవం**

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామానికి చెందిన వద్దే బాలమ్మ (55) శుక్రవారం (30-01-2026) మృతి చెందింది. ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను స్థానిక నాయకులు ప్రమోచించారు.అనంతరం మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ 3 వేల రూపాయలు, మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి 3 వేల రూపాయలు, స్థానిక సర్పంచ్ వానరాశి రాములమ్మ భర్త వెంకటేష్ 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కోఆపరేషన్ మెంబర్ ముజిబుర్ రెహ్మాన్, మాజీ సర్పంచ్ బాలకృష్ణయ్య, వార్డు మెంబర్ వట్టెల శేఖర్ యాదవ్, లకుమల్ల చెన్నకేశవులు, టీఆర్ఎస్ నాయకులు వానరాశి వెంకటేష్, నీరడి శేఖర్, లకుమాల విజయ్ కుమార్, పెంటయ్య, వెంకటయ్య, నరేష్ కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# 23వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థిగా ముగూటి ప్రియాంక తులసి నామినేషన్ దాఖలు.

**సదాశివపేట టౌన్ : ఫిబ్రవరి 2 గాండీవం,**

రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సదాశివపేట మునిసిపాలిటీ లోని 23వ వార్డు నుంచి బి ఆర్ ఎస్ పార్టీ ముగుట్టి ప్రియాంక తులసి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా మునిసిపల్ కార్యాలయానికి చేరుకున్న ఆయన ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ముగుట్టి తులసి రాజేందర్ మాట్లాడుతూ 23వ వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తామని హామీ ఇచ్చారు. నామినేషన్ కార్యక్రమంలో ఇంద్ర మోహన్ గౌడ్ మాజీ కౌన్సిలర్ , కోడూరు అంజయ్య మాజీ కౌన్సిలర్ , చుక్కల మల్లేశం , అర్జున్ గౌడ్ తోపాటు భారత రాష్ట్ర సమితి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# కార్యాకర్తను పరామర్శించిన

## జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్

**నారాయణఖేడ్ ఫిబ్రవరీ 01 గాండీవం**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం పెద్ద ముబారక్ పూర్ గ్రామానికి చెందిన నవీన్ సాగర్ గారి తండ్రిమారుతి సాగర్ అనారోగ్యంతో నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ ఎస్ పార్టీ నాయకులు గుబ్బపు మచ్చేందర్ ఆసుపత్రికి వెళ్లి వారికి పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చీమల్ పాడ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బసవరాజు పటేల్ ఇస్మాయిల్, నారాయణఖేడ్ మున్సిపల్ 4వ వార్డు బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్,నాయకులు సందీప్ హన్మండ్లు సాయిలు,సంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# అర్థం కోహెడ మండల కేంద్రం

**సిద్దిపేట జిల్లా, ప్రతినిధి,ఫిబ్రవరి 2 గాండీవం :**

ఓపెన్ జిమ్ సెంటర్ ను సందర్శించి ఆరోగ్యమే మహాభాగ్యము సూక్తిని చిన్నారి విద్యార్థులు ప్రతిరోజు మరో వద్దని పిలుపునిచ్చిన ప్రముఖ సంఘ సేవకులు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ ఈరోజు సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ సెంటర్ సందర్శించిన ప్రముఖ సంఘ సేవకులు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ ఓపెన్ జిమ్ సెంటర్ వచ్చిన చిన్నారి బాలలతో ఆయన ముచ్చటిస్తూ చిన్నారి బాలులో చిన్నప్పటి నుండే వ్యాయామం చేయాలని ఆయన పేర్కొన్నారు ఆరోగ్యమే మహాభాగ్యము అని సూక్తిని చిన్నారి విద్యార్థులు ప్రతిరోజు వ్యాయామం చేసినప్పుడు గుర్తుపెట్టుకోవాలని చిన్నారులతో అన్నారు. వ్యాయామం ద్వారా ఆరోగ్యవంతంగా ఉంటామని చిన్నారులతో అన్నారు కాబట్టి ప్రతిరోజు ఉదయాన్నే లేచి ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్ ను మీ స్నేహితులకు మీరు తప్పకుండా వ్యాయామం చేయాలని విద్యార్థులకు సూచన చేశారు మంచిగా చదివి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని చిన్నారులతో అన్నారు చిన్నప్పటినుండి మంచి అలవాట్లను నేర్చుకోవాలని క్రమశిక్షణ జాతీయత దేశభక్తి మన సంస్కృతి సాంప్రదాయాలను పునికి పుచ్చుకోవాలని విద్యార్థులతో అన్నారు ఈ జిమ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేసిన హుస్నాబాద్ శాసనసభ్యులు రాష్ట్ర రవాణా బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జగదీష్ చిన్నారి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



ప్రజల సమస్యలపై గాండీవం



# జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్--12 లో భాగంగా 83 మంది బాలకార్మికులకు విముక్తి

## -- జిల్లా ఎస్పీ డి. జానకి,

( మహబూబ్నగర్ జిల్లా గాండీవం దినపత్రిక ఫిబ్రవరి 1 )

బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్--12 కార్యక్రమంలో భాగంగా, 01.01.2026 నుండి 31.01.2026 వరకు మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో విస్తృత దాడులు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ డి.జానకి, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు, హోటళ్లు తదితర ప్రాంతాలలో నెల రోజుల పాటు నిర్వహించిన ఈ దాడులలో భాగంగా మొత్తం 83 మంది బాలకార్మికులను గుర్తించి వారికి విముక్తి కల్పించాం అని ఎస్పీ తెలిపారు.వీరిలో 07 మంది బాలికలు, 76 మంది బాలురు ఉన్నారని చెప్పారు.

**వివరాలు ఇలా ఉన్నాయి:**

తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు -- 03 బాలికలు, 48 బాలురు,ఇతర రాష్ట్రాలకు చెందినవారు -- 04 బాలికలు, 28 బాలురు,బాలబాలికలను అక్రమంగా పనిలో పెట్టుకున్న యాజమాన్యాలపై చట్టప్రకారం చర్యలు తీసుకుని మొత్తం 54 కేసులు నమోదు చేయడం జరిగింది అని ఎస్పీ వెల్లడించారు.విముక్తి పొందిన పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (జఔజ) కి



అప్పగించగా, సిడబ్ల్యుసీ సభ్యులు పిల్లల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి, పిల్లలను తిరిగి చదువుల వైపు మళ్లించేందుకు సూచనలు చేసి, అనంతరం తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు అని తెలిపారు.బాల కార్మికత్వం సమాజానికి ముప్పుగా మారుతోందని, పిల్లల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ తరహా అక్రమాలపై ఇకపై కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరిస్తూ, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ కు సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ ఆపరేషన్ స్మైల్--శ×× కార్యక్రమానికి అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం నోడల్ అధికారిగా వ్యవహరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చురుకుగా పనిచేసి బాలకార్మికులకు విముక్తి కలిగేలా బాధ్యతలు నిర్వర్తించిన ఆపరేషన్ స్మైల్ బృందం సభ్యులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# కేసీఆర్‌పై కక్షసాధింపు చర్యలు ఆపాలి

## జాబితాపూర్‌లో బీఆర్ఎస్ గ్రామ శాఖ నిరసన

జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 01, గాండీవం:

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావుపై రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరిత రాజకీయ కుట్రలకు పాల్పడుతోందని విమర్శిస్తూ జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ నిరసన చేపట్టాయి. ఆదివారం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ పేరుతో కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చూడటం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. పదేళ్ల కాలంలో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన నేతపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.కుట్రలు వీడాలి ఇప్పటికైనా కక్షపూరిత రాజకీయాలు మానుకుని, ప్రజల సంక్షేమంపై దృష్టి సారించాలని వారు డిమాండ్ చేశారు.కేసీఆర్ పై సాగుతున్న ఈ విచారణను తక్షణమే నిలిపివేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిత్తారీ స్వప్న-శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు జెలందర్, సూర్యప్రకాష్, రాజేంద్రప్రసాద్ , సురేష్, రంజిత్ ,వినోద్, మలేషం, వినయ్, శేఖర్, మధు, ప్రసాద్, సతీష్, ప్రశాంత్, సంతోష్, సాయి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# లయోలా ట్యూషన్ నిర్వాహకుడు ఆకుల సదానంద పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

## పలు పాఠశాలల కరస్పాండెంట్లు

ద్వారక నగర్ ఫిబ్రవరి 01 గాండీవం

మార్కండేయ కాలనీలో గల లయోలా ట్యూషన్స్ నిర్వాహకుడు ఆకుల సదానందం పై నిన్న జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం , దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని విద్య సంస్థల మనుగడకు పాటుపడాలని కోరుతున్నాం ఈ దాడిలో గాయపడిన సదానందం ను ప్రభుత్వ ఆమోదిత పాఠశాలల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారపు యాదగిరి గౌడ్ సంఘం పెద్దపెల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు పరుపాటి అంజా రెడ్డి, అధ్యక్షులు కంది రవీందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చందుపట్ల తిరుపతిరెడ్డి ప్రభుత్వ ఆమోదిత పాఠశాల సంఘం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు అధర్ సండే సమ్మారావు ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయ సంఘం ప్రతినిధి నందు తదితరులు పరామర్శించారు.

# నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 01,గాండీవం



కలెక్టరేట్లో సోమవారం నాడు (02.02.2026) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు.మున్సిపల్ ఎన్నికలు మాడల్ కోడ్ అమలులో ఉన్నందున అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు, పురపాలక ఎన్నికల అనంతరం ప్రజావాణి నిర్వహణపై మరోసారి పత్రిక ప్రకటన విడుదల చేస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ యాప్ ద్వారా 02- 2- 26 నుండి ఎరువుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభం.

సంగారెడ్డి జిల్లా,ప్రతినిధి,ఫిబ్రవరి 1 గాండీవం :



సంగారెడ్డి జిల్లాలోని రైతులు ఫర్టిలైజర్ యాప్ కు ఉపయోగించి అవసరమైన ఎరువులను యూరియా సులభంగా పారదర్శకంగా కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా ఎరువుల సరఫరా లో స్పష్టత సమయపాలనతో పాటు మధ్యవర్తుల పాత్రను తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ఎరువుల డీలర్లు ఈ యాప్ ను అనుసంధానమై ఉన్నారని రైతులు తమ ఆధార్ నంబర్ మరియు రైతు వివరాలతో లాగిన్ అయి ఎరువులు కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఫర్టిలైజర్ యాప్ వినియోగ విధానం పై రైతులకు సహాయం అందించేందుకు ప్రతి ఎరువుల డీలర్ వద్ద ఏ ఈ ఓ లకు వాలంటీర్లుగా నియమించడం జరిగిందని తెలిపారు. దీనివల్ల రైతురు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాప్ ఉపయోగపడగలరని పేర్కొన్నారు. రేపటి నుంచి ఎరువుల యూరియా కొనుగోలు కోసం వచ్చే రైతులు తప్పనిసరిగా తమ ఆధార్ నంబర్ తో పాటు తమ పట్టాదార్ పాస్ బుక్ నంబరు కూడా తీసుకొని రావాలని సూచించారు. పీ ప్రావీణ్య జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మన్యం పార్వతీపురం జిల్లాపాలకొండ నియోజకవర్గంవీరఘట్టం మండలంబొడ్లపాడు గ్రామానికి పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు

(అమరావతి గాండీవం దినపత్రిక ఫిబ్రవరి 1)

నిమ్మక జయకృష్ణ ఆదేశాలు మేరకు ఎ ఇ కొట్లా సోమేశ్వరరావు, జె ఎల్ ఎం లావేటి నాగరాజు, బొడ్లపాడు గ్రామానికి విచ్చేసి గ్రామంలో ఎక్కడ ఎక్కడ ఏ ఏ వీధికి కరెంటు ఫోల్స్ పడతాయి ఎక్కడ నుంచి ఎక్కడ వరకు వైరింగ్ చెయ్యాలి అనే డీటేల్స్ కోసం రావడం జరిగింది ఈ సందర్భంగా జనసేన జానీ వారితో మాట్లాడుతూ గ్రామ సెంటర్ నుంచి గ్రామ దేవత గుడి వరకు వైరింగ్ చెయ్యాలి ఏ ఏ వీధిలో ఎన్ని ఎన్ని స్థంబాలు కావాలి అనేది క్లియర్ గా వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు ఈ సందర్భంగా జనసేన జానీ మాట్లాడుతూ ఏ గ్రామంకి ఎప్పుడు ఏమి కావాలి అని అడిగిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ వెను వెంటనే వాటికి సంబందించిన అధికారులుతో మాట్లాడి తొందరగా పని పూర్తి చేసే బాధ్యత ఎమ్మెల్యే తీసుకుంటున్నారు అని ఇలాంటి శాసనసభ్యులు ప్రతి నియోజకవర్గంలో ఉండాలని కోరుకునే విధంగా తన యొక్క పరిపాలన ఉండటం వారికి మా గ్రామ ప్రజలు తరుపున ధన్యవాదములు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం అని తెలియజేసిన జనసేన జానీ



# కూచిపూడి నృత్యం భారతీయ సంస్కృతికి చిహ్నం

## ...... ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యామ్ కుమార్

## ..... నాట్య మయూరి ఉజ్వల కు సన్మానం

ద్వారకా నగర్ ఫిబ్రవరి 1 గాండీవం

కూచిపూడి నృత్యం భారతీయ సంస్కృతికి నిజంగా ఒక చిహ్నం లాంటిదని గోదావరిఖని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యామ్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక కోదండ రామాలయం ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమం సందర్భంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం వేడుకల్లో కూచిపూడి నృత్య ప్రదర్శన చేసిన నృత్య ఖని వ్యవస్థాపకురాలు గుమ్మడి ఉజ్వల ను గడ్డం శ్యామ్ కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో ప్రతి సంవత్సరం నిర్వహించే రిపబ్లిక్ డే సందర్భంగా కూచిపూడి నృత్య ప్రదర్శనకు తెలంగాణ రాష్ట్రం నుండి 30 మంది నృత్య కళాకారులు ఎంపిక చేయగా పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ఉజ్వల ఆ ప్రదర్శనకు ఎంపిక కావడం, ఆ ప్రదర్శన విజయవంతమై ప్రముఖుల మన్ననలు పొందడం గర్వకారణం అన్నారు.సంప్రదాయ కళలను మరచిపోతున్న ఈరోజుల్లో కూచిపూడి నృత్యన్నీ మరింత విస్తరింపజేసేందుకు ఉజ్వల చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కూచిపూడి నృత్యంలో మాస్టర్ డిగ్రీ పూర్తి చేసిన ఉజ్వల గడిచిన రెండు దశాబ్దాలుగా పారిశ్రామిక ప్రాంతంలో నృత్య ఖని ని పేరుతో వందలాది మందికి కూచిపూడి నృత్యం లో శిక్షణ ఇస్తున్నారని, నృత్య ప్రదర్శన లో ఉజ్వల ది అద్భుతమైన అభినయం అని అయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉజ్వల మరిన్ని ప్రదర్శనలు ఇచ్చి రాష్ట్రనికి, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని అయన ఆకాంక్షించారు. ఉజ్వలకు ఎల్లవేళల సహకారంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి పెద్దలు, నిర్మలాదేవి, తగరపు శంకర్, రమేష్ తో పాటు విద్యార్థినిలు పాల్గొన్నారు



# కొండగట్టు గిరిప్రదక్షిణతో శని పీడలు తోలుగుతాయి

## చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరామ్ మహారాజ్

## వేలాది భక్తులతో 37 వ గిరిప్రదక్షిణ సక్సెస్

జగిత్యాల ప్రతినిధి పిబ్రవరి 01,గాండీవం:

జగిత్యాల జిల్లాలో కొలువై ఉన్న కొండగట్టు ఆంజనేయస్వామి గిరిప్రదక్షిణ చేస్తే శని పీడలు తోలుగుతాయని చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరామ్ మహారాజ్ అన్నారు. కొండగట్టు 37వ గిరి ప్రదక్షిణ ఆదివారం పౌర్ణమి సెలవు రోజు రావడంతో వేలాది మంది భక్తులు తరలిరాగ సురేష్ ఆత్మరామ్ కొబ్బరికాయలు కొట్టి ప్రారభించి సుమారు 2 గంటల పాటు జై శ్రీరామ్ నామస్మరణ చేస్తూ గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ ఆత్మరామ్ మహారాజ్ అభిభాషణ చేస్తూ...గిరిప్రదక్షిణతో భక్తులు శ్రీసీతారామ,లక్ష్మణసహిత హనుమంతుని పరిపూర్ణనుగ్రహం పొందుతారని అన్నారు. కొండగట్టు ఆంజనేయస్వామి గిరి ప్రదక్షిణలో పాల్గోశీటే మీ బాధలు, సర్వగ్రహ,శని పీడలు తొలగిపోతాయాని చెబుతూ గిరిప్రదక్షిణ చేసినవారికి భూప్రదక్షణ చేసిన పుణ్యము లభిస్తుందని పేర్కొన్నారు.మన ఆత్మలోనే పరమాత్మను స్మరిస్తూ మన చుట్టు మనం తిరుగుతూ చేసేదే ఆత్మ ప్రదక్షిణని, మూలవిరాట్ చుట్టు తిరుగుతే అది ప్రాకార ప్రధక్షణ అవుతుందని సురేష్ ఆత్మరామ్ వివరించారు. శిఖరం చుట్టూ తిరగడాన్ని గిరిప్రదక్షిణ అంటారని, ఒక్కసారి గిరిప్రదక్షిణ చేస్తే కోటి సార్లు ఆత్మప్రదక్షిణ, కోటిసార్లు మూలవిరాట్ చుట్టు ప్రదక్షణ, కోటిసార్లు అంగప్రదక్షిణ చేసిన ఫలితం లభిస్తుందని తెలిపారు.తెలంగాణాలోనే మొదటిసారిగా జగిత్యాల లో 20 అడుగుల వెంకటేశ్వరస్వామి 3డీ సైకత ఇసుక శిల్ప ప్రతిష్టరాధన కార్యక్రమం ఎగ్జిబిషన్ మైదానంలో ఈనెల 5 నుండి మార్చి 5 వరకు భక్తులు దర్శించుకోవచ్చని ప్రధాన ఆర్గనైజర్ వేముల ఉమారాణి తెలిపారు. ఈ సందర్భంగా కొండగట్టులో ఉమారాణి భక్తులకు కరపత్రాలు పంపిణిచేశారు. కార్యక్రమంలో జగిత్యాల నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, కేశవ రెడ్డి, వంశీదర్ రావు, తిరుపతి నాయక్, కిరణ్ కుమార్, శేఖర్, కస్తూరి దివ్య, నాగిశెట్టి అపర్ణ,వేముల ఉమారాణి,కొండ్ర రమాదేవి,సంత గౌతమ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పూరెళ్ల బాబు, శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.





# 22 వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వడ్ల మహేశ్వరి వీరేశం ఇంటింటి ప్రచారం ముఖ్య అతిథిగా విచ్చేసిన

## ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి .

గాండీవం సదాశివపేట ప్రతినిధి 01-02-26 ఆదివారం

22 వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వడ్ల మహేశ్వరి వీరేశం ఇంటింటి ప్రచారం ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి . టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన పనులు వడ్ల మహేశ్వరి వీరేశం ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు 22వ వార్డులో జరిగిన ప్రతి పని సిసి రోడ్డు సిసి డ్రైవ్ వీధి దీపాలు మంచినీటి సరఫరా బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే జరిగిందని , చింతా ప్రభాకర్ గారు 22వ వార్డు పై ప్రత్యేక దృష్టి పెట్టారని 22వ వార్డు లో బి ఆర్ఎస్ అభ్యర్థి. వడ్ల మహేశ్వరి విజయానికి ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని , కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల కాలంలో 22వ వార్డుకు చేసిన ఒక్క పని కూడా లేదని కాంగ్రెస్ నాయకులు ఏ మొహం పెట్టుకొని ఓటు అడగడానికి వస్తున్నారని అన్నారు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమయ్యాయని అడగాల్సిన అవసరం ఉందని కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తానన్నాడని ఒకరికి కూడా ఇవ్వలేదని విద్యార్థులకు చదువుకోడానికి 5 లక్షల ఫీజు కార్డు ఇస్తానన్నాడని ఒక స్కూటీ ఇస్తానన్నాడు ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు వృద్ధులకు 4000 పెన్షన్ అందిస్తానని రెండు నెలల పైసలు తినేశాడని రైతుబంధు ఇప్పటికీ సరిగ్గా అందడం లేదని అన్నారు చింత సాయినాథ్ గారు మాట్లాడుతూ కాలనీ సమస్యలు ప్రతి ఒక్కటి స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గారికి తెలుసునని ప్రతి సమస్యను తీర్చే బాధ్యత నేను తీసుకుంటానని వార్డులో అవసరమైన అభివృద్ధి పనులకు పూర్తిగా సహకరిస్తానని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వడ్ల మహేశ్వరి వీరేశం గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు ఈ కార్యక్రమంలో గొల్లగూడెం సర్పంచ్ నవీన్ యాదవ్ మునిపల్లి మాజీ సర్పంచ్ రమేష్ ఉద్యమకారుడు మన్సూర్ హుస్సేన్ యువకుడు పార్టీ యువత ఉపాధ్యక్షుడు కార్తీక్ యాదవ్ మరియు విజయ్ కుమార్ కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





# వ్యాపార రంగంలో గిరిజనూలు ముందుకు రావాలి.

సంగారెడ్డి జిల్లా,ప్రతినిధి ఫిబ్రవరి, 1 గాండీవం

చౌటకూర్ మండలం బొమ్మారెడ్డి గూడెంలో ఆదివారం నాడు జై భవాని జై సేవాలాల్‌టెంట్ హౌస్, డెకరేషన్, సౌండ్, ఏకే ఫోటోగ్రఫీ నూతన షాప్ ను గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ గ్రామ పెద్దలు వార్డు సభ్యులతో కలసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ మాట్లాడుతు గిరిజన యువకులు వ్యాపారం రంగంలో వచ్చి వివిధ రకాల వ్యాపారన్ని కొనసాగించాలని యువకులకు తెలియజేసారు గ్రామం లో కొనసాగే ప్రతి సోమవారం మార్కెట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు, వార్డ్ సభ్యులు గోపాల్, సుభాష్, రవీందర్ నాయక్ మాజీ ఎంపీటీసీ సుదర్శన్, శంకర్ నాయక్ మారుతీ, రాజు,అకేష్, ఆనంద్, అవినాష్, సంతోస్, లక్ష్మమాన్ లు పాల్గొన్నారు






# గోదావరిఖని మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర 44 హుండీల లెక్కింపు

గత జాతర కంటే. 8,86195 రూపాయలు ఎక్కువ

సింగరేణి బి గెస్ట్ హౌస్ పక్కన సారలమ్మ గుడి ఆవరణంలో ఉండి లెక్కింపు

హాజరైన కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎండోమెంట్ ఏ సిసుప్రియ రామగుండం డిప్యూటీ ఎమ్మార్వో లక్ష్మి

జాతర కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఈవో కాంత రెడ్డి

గోదావరిఖని ఫిబ్రవరి 01 గాండీవం

శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ కోఆర్డినేటర్ మమతారెడ్డి ఆధ్వర్యంలో 80 మంది సేవాసమితి మహిళలు ఉండి లెక్కింపులో పాల్గొన్నారు గోదావరిఖని నుంచి కొందరు మహిళా సేవకురాలు లెక్కింపులో పాల్గొన్నారు హుండీ లెక్కింపును జాతర పూజా కమిటీ సీనియర్ సభ్యులు గుండబోయిన వెంకన్న కొబ్బరికాయ కొట్టి ఉండి లను ప్రారంభించారు. హుండీలా ఆదాయం 31,26,324 రూపాయలు వేలం ద్వారా 19,89,000 రూపాయలు టికెట్ల ద్వారా 6,59,560 రూపాయలు మొత్తం ఆదాయం 57,74,884 రూపాయలు బంగారం రెండు గ్రాముల 900 మిల్లి గ్రాములు వెండి 7 వందల తొంబై ఎనిమిది గ్రాములు గత జాతర కంటే. 8,86195 రూపాయలు ఎక్కువ లెక్కింపులో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎసి నాయిని సుప్రియ రామగుండం డిప్యూటీ తాసిల్దార్ బి లక్ష్మి ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ జాతర కమిటీ చైర్మన్ పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి కే మోహన్ రెడ్డి బంగారు రాజయ్య జగన్ పైన కనకయ్య పూజ కమిటీ మొక్క రాజయ్య గుండబోయిన వెంకన్న ఏ



మల్లేష్ ముడారి నగేష్ మురారి రామచందర్ జరిగే సంతోష్ రామ్మూర్తి రామ్మూర్తి భూమయ్య నర్సింగరావు వీఆర్వో వారి పెల్లి రాయలింగం వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై మనోహర్ హెడ్ కానిస్టేబుల్ సగయ్య వెంకటలక్ష్మి జయ మహేష్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తుతో ఏర్పాటు చేశారు ఎలాంటి పవాంఛనీయ సంఘటనకు దావులేకుండా ప్రశాంతంగా హుండీ లెక్కింపు కార్యక్రమం ముగిసింది.

ప్రజల సమస్యలపై గాండీవం

02 సోమవారం ఫిబ్రవరి 2026

# మైనారిటీ రెసిడెన్సీయల్ పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ పార్టీ

**నారాయణఖేడ్ ఫిబ్రవరీ 01 గాండీవం**

నారాయణఖేడ్ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో ప్రిన్సిపాల్ గజ్వాడ రాములు గారి ఆధ్వర్యంలో ఫేర్వెల్ పార్టీ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ రసోలా శ్రీశైలం హాజరై విద్యార్థులను పరీక్షలకు తగు నియమాలు వివరించడం జరిగింది.. అనంతరం విద్యార్థులు నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో అలరించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




# కక్ష సాధింపు రాజకీయలు మానుకో రేవంత్ రెడ్డి

**కాల్వ శ్రీరాంపూర్,ఫిబ్రవరి 01, గాండీవం :**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడాన్ని. వ్యతిరేకిస్తూ కాల్వ శ్రీరాంపూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ధర్నా ర్యాలీ కార్యక్రమాన్ని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. కమాన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు.ప్రభుత్వానికి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ .. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారు.దేశంలోనే కాదు ప్రపంచంలో కెసిఆర్ పేరు మారుమ్రోగుతే ఓటుకు నోటు కేసులో ఇరుక్కున్న రేవంత్ రెడ్డి కక్షపూరితంగా కెసిఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం...60 లక్షల మంది కార్యకర్తలు, నాలుగు కోట్ల మంది ప్రజా ఆశీస్సులు కేసీఆర్ కు ఉన్నాయి .రేవంత్ రెడ్డి సర్కార్ మూర్ఖమైన రాజకీయ తీరును ప్రజలందరూ గమనిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడం ఖాయం.ఇది చట్టపరమైన విచారణ కాదు ఇదే ముమ్మాటికి రాజకీయ సాధింపు చర్య. కేసీఆర్ జోలికి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొందపెట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉన్నదని తెలియజేస్తూ కేసీఆర్ జోలికొస్తే తెలంగాణ ఊరుకోదని హెచ్చరించిన శ్రీరాంపూర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్,మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి,సర్పంచులు నాగరాజు,మోహన్-రాణి,మంథని రాజయ్య, అశోక్-లక్ష్మి,తీగల



నాగరాజు,మాజీ సర్పంచులు బైరం రమేష్,దాసరి లావణ్య-రమేష్,సిరికొండ కొమురయ్య,మాజీ వైస్ ఎంపీపీ శిరీష-అనిల్,మాజీ ఎంపీటీసీలు కొల్లూరి రామ-రాయములు, ఎండి ఇబ్రహీం, నాయకులు గొడుగు మల్లేష్,సదయ్య,యనూనేటీ కుమార్,కుంటశ్రీకాంత్,కుంభం రాజు,తాత సాయికిరణ్ యాదవ్,సువర్ణ బిట్టు,సాయి,శ్రీకాంత్,ఓడ్నాల శ్రీనివాస్,రవి,సారంగపాణి,తాండ్ర అనిల్,మేర్గవేనా కుమార్, కుమారస్వామి,రాజేష్,రాజయ్య బిఆర్ఎస్ కుటుంబా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మన్యంకొండలో వైభవంగా హనుమత్ వాహన సేవ

-ఘనంగా ప్రభోత్సవం

-హనుమత్ వాహనంపై ఊరేగిన వెంకటేశ్వర స్వామి వారు

-నేడు అశ్వవాహన సేవ ద్వితీయ ప్రభోత్సవం

**దేవరకద్ర, ఫిబ్రవరి 1 గాండీవం:**

మహబూబ్ నగర్ జిల్లా మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి హనుమత్ వాహన సేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజు ఒక సేవ చొప్పున దేవస్థానంలో నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఉత్సవాల 4వ రోజు స్వామివారి హనుమత్ వాహన సేవ కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం రథ మండపంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం హనుమత్ వాహనంపై దేవస్థానం పురవీధుల గుండా స్వామి వారిని ఊరేగించారు. రకరకాల ఆభరణాలు, పూల అలంకరణలో స్వామివారు హనుమత్ వాహనంపై ఊరేగుతూ భక్తకోటికి దర్శనం ఇచ్చారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు స్వామివారి సేవను చూసి తరించారు.

**-ఘనంగా ప్రభోత్సవం:**

మన్యం కొండ దేవస్థానంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శనివారం అర్ధరాత్రి స్వామి వారి ప్రభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారి రథోత్సవానికి ఒకరోజు ముందు ఈ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే స్వామివారిని దేవస్థానం గర్భగుడి నుండి హనుమత్ వాహనంపై తేరు మైదానానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. పురోహితుల వేదమంత్రాలు, సన్నాయి వాయిద్యాలు, కాగడాల వెలుతురు, భక్తుల హరినామశ్చరణల మధ్య ఈ ఊరేగింపు ముందుకు కదిలింది. అనంతరం అక్కడ భక్తుల మధ్య స్వామి వారి ప్రభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారిని మళ్లీ హనుమత్ వాహనంపై గర్భగుడిలోకి తీసుకెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాలను యధావిధిగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో మన్యంకొండకు తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, పర్యవేక్షకుడు నిత్యానంద చారి, దేవస్థానం పురోహితులు, సిబ్బంది, వివిధ



ప్రాంతాలనుండి తరలి వచ్చిన భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**-నేడు అశ్వవాహన సేవ**

మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం రాత్రి స్వామివారి అశ్వ వాహన సేవ, ద్వితీయ ప్రబోత్సవ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుండి కాక ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు మన్యంకొండకు తరలివస్తారు. దీంతో భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వద్ద అని ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా స్వామివారిని అలంకరణలో అశ్వ వాహనంపై ఊరేగిస్తారు. అనంతరం స్వామివారి ద్వితీయ ప్రభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

# సీట్ విచారణకు వ్యతిరేకంగా సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

## మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకుల నిరసన

**మల్లాపూర్, ఫిబ్రవరి 1, గాండీవం:**

మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల ప్రధాన కూడలి వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పై రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా నోటీసులు ఇచ్చి విచారణ చేపట్టడం దారుణం అని బిఆర్ఎస్ శ్రేణులు గ్రామ గ్రామాన సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# గాంధీ మెడికల్ కాలేజీ ఆవరణలో మెడికల్ కాలేజీ, జనహిత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సి పి ఆర్ శిక్షణ కార్యక్రమం

**తెలంగాణ ఫిబ్రవరి 01 గాండీవం**

మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉన్నదని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం గాంధీ మెడికల్ కాలేజీ ఆవరణలో మెడికల్ కాలేజీ, జనహిత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సి పి ఆర్ శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్తీ ఆహారం, కలుషితమైన వాతావరణం వలన కూడా వివిధ రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. మన ముందు జనరేషన్ వారు ఎలాంటి కల్తీ లేని ఆహారం తీసుకోవడం వలన ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని, ఎక్కువకాలం పాటు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా జీవించారని వివరించారు. ప్రస్తుతం మనం కల్తీ ఆహారం తినడం, ఆరోగ్య పరంగా తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన పలు రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నామని చెప్పారు. ప్రస్తుత కాలంలో ప్రధానంగా గుండె సంబంధిత సమస్యలతో బాధపడే వారి సంఖ్య గణనీయంగా పెరిగిన విషయాన్ని గుర్తు చేశారు. గుండెపోటుకు గురైన వారికి తక్షణమే జూ= చేయడం వలన మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించే వరకు బ్రతికించే అవకాశాలు ఉంటాయని అన్నారు. జూ= పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. జూ= పై ఉచిత శిక్షణ నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు.కార్యక్రమంలో నిర్వాహకులు నర్సింహామూర్తి, రవీందర్, డాక్టర్ లు లింగమూర్తి, రాజశేఖర్, నోముల ప్రకాష్, రాజశేఖర్, మహేశ్వర్ రెడ్డి, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, శ్రీధర్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అంబోతు రాంబాబు చేసిన వ్యాఖ్యలు వింటే సభ్యసమాజం సిగ్గుతో తల దించుకుంటుంది!!

## నీలాంటి నికృష్టపు నీతులను చంద్రబాబు కఠినంగా శిక్షించాలి

**గోదావరిఖని ఫిబ్రవరి 1 గాండీవం**

ఆంధ్ర ప్రదేశ్ లో రాంబాబు అనే వ్యక్తి ఒక మాజీ మంత్రి అయినటువంటి వ్యక్తి మాట్లాడే మాటలేనా ఇటువంటి మూర్ఖులకు తగిన గుణపాఠం చెప్పక పోతే ప్రజాస్వామ్య వ్యవస్థ అంధకారం అవుతుంది!! శవ రాజకీయాల పునాదులపై పుట్టిన పార్టీకి ఆ పార్టీ నాయకులకు ఇటువంటి మాటలు తప్ప మంచి మాటలు వస్తాయనుకోవటం హాస్యాస్పదం. ప్రజా జీవితం లో ఉన్న వ్యక్తులే ఇలాంటి మాటలు మాట్లాడితే సామాన్య ప్రజలకు సైతం కోపం కట్టలు తెంచుకుని తగిన బుద్ధి చెప్పడం ఖాయం, ఆ పార్టీ అధినేత జగన్ కు కూడా ఒక్కటే చెప్తున్నాం ఇది జంగిల్ రాజ్యమే ఐతే నీలాంటి వాళ్లు జనం లో తిరగను కూడా తిరుగవు. ఖబడ్దార్ జగన్ ఒ కొ , బాబాయ్ నీ చంపి ఆ చావును అడ్డం పెట్టుకొని అధికారంలోకి వచ్చిన మీకు జనం కర్రు కాల్చి వాత పెట్టి 11 కు పరిమితం చేసినా సిగ్గు రాకపోగా నోరు ఉంది కదా అని ఎలా పడితే అలా మాట్లాడితే సామాన్య ప్రజలే నాలుక కోస్తారు జాగ్రత్త అని ఆదివారం గోదావరిఖనిలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టియుసి అధ్యక్షుడు, పెగడపల్లి రాజనర్సు కార్పొరేషన్ అధ్యక్షుడు, కొండే శ్రీనివాస్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి, నరెడ్డి స్వరాజ్యం రాష్ట్ర మహిళా మాజీ కార్యదర్శి,



సుందిళ్ల స్వామి ఎస్ఎస్ఎల్ టౌన్ మాజీ కార్యదర్శి, బరిగెల కళావతి రాష్ట్ర మాజీ మహిళా కార్యదర్శి, కూసి నర్మదా తెలుగుదేశం పార్టీ సీనియర్ రాష్ట్ర మహిళా నాయకురాలు, చిట్యాల అశ్విని రాష్ట్ర మాజీ మహిళా కార్యదర్శి, మాటేటి లక్ష్మి రాష్ట్ర టిఎన్టియుసి అధ్యక్షురాలు, బిక్కిం వీరేందర్ రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ మాజీ కార్యదర్శి, కామెర రాజబాబు ఎస్సీ సెల్ మండలం మాజీ అధ్యక్షులు, జనగాం కుమార్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మాజీ నెంబర్, రామగిరి రాజేశ్వరి మాజీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతో కేసీఆర్‌కు సిట్ నోటీసులు

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నేతృత్వంలో హుజురాబాద్‌లో భారీ ర్యాలీ

**హుజురాబాద్, ఫిబ్రవరి 01, గాండీవం :**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ బాపూజీగా ప్రజల గుండెల్లో నిలిచిన కేసీఆర్‌కు సిట్ నోటీసులు పంపడాన్ని నిరసిస్తూ హుజురాబాద్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో ఆదివారం ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.హుజురాబాద్ పట్టణ సమీపంలోని సిరసపల్లి క్రాస్ రోడ్ నుంచి శాలపల్లి, ఇందిరానగర్ వరకు కొనసాగింది. రంగాపూర్, గొల్లపల్లి, రాజపల్లి, చెల్పూర్ గ్రామాల మీదుగా సాగిన ఈ ర్యాలీ అంతా జై తెలంగాణ జై కెసిఆర్ సీఎం డాం డాం నినాదాలతో మారుమోగింది. అనంతరం తిరిగి సిరసపల్లి క్రాస్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ బైక్ ర్యాలీలో సుమారు రెండువేల బైకులు పాల్గొనగా... సుమారు 4000 మంది కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కేసీఆర్‌కు సిట్ నోటీసులు పంపడం హేయమైన, రాజకీయ కక్షతో చేసిన చర్యగా తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌పై ఎలాంటి అక్రమాలు లేవని, ప్రజలే ఆయనకు అండగా నిలుస్తారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణం ఎన్నికల ఇంచార్జ్ భూపతి రెడ్డి, జమ్మికుంట పట్టణ ఇంచార్జ్ సుదీర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను మానుకోవాలి.

**గొల్లపల్లి (గాండీవం) పిబ్రవరి 1**

బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ పార్టీ శ్రేణులు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు.పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.బిఆర్ఎస్ రాష్ట్ర అధినాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డు పై నిరసన తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోన్ టాపింగ్ అనేది రాష్ట్ర అంతర్గతంగా భద్రత గురించి ఆయా రాష్ట్రాలు నిఘా వ్యవస్థ ఫోన్ ట్యాపింగ్ చేస్తుందని అసలు ఇది కేసే కాదన్నారు.కేవలం రాజకీయంగా కక్ష సాధిస్తూ మున్సిపల్ ఎన్నికలలో లబ్ధి పొందాలని చూస్తున్నట్లు వారు విమర్శించారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో.మండల అధ్యక్షులు గోస్కుల జలందర్.మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం,కాంపెల్లి హన్మాండ్లు,చెవుల రవీందర్ ఎరవేణి రమేష్. నల్ల శ్యామ్. రవీందర్.సత్యం.బాలాభక్తుల కిషన్.లింగారెడ్డి.కచ్చు కొమురయ్య.కోమల్ల జలందర్. సామాల విరస్వామి.ధావుల రాకేష్.నవ్వ తిరుపతి. పోషయ్య.బిఆర్ఎస్ మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి ఎస్ భి ఐ, బ్యాంక్ లో సీనియర్ హెడ్ గార్డ్ ఎన్ .దశరథ్ పదవీ విరమణ శుభాకాంక్షల అభినందన సభ...

**సంగారెడ్డి జిల్లా,ప్రతినిధి,ఫిబ్రవరి 1 గాండీవం :**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని భారతీయ స్టేట్ బ్యాంక్ లో సీనియర్ హెడ్ అర్మడ్ గార్డ్ గా గత 18సంవత్సరాలుగా పనిచేసి పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా బ్యాంకు అధికారులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలతో అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశరథ్ ఆర్మీ లో పనిచేసి రిటైర్మెంట్ తర్వాత మళ్ళీ మన సంగారెడ్డి ఎస్ భి ఐ బ్యాంకులో ఉద్యోగం చేస్తూ మళ్ళీ 2వ సారి కూడా ఆరోగ్యంగా పదవీ విరమణ పొందడం సంతోషంగా ఉందన్నారు. రిటైర్మెంట్ తరువాత తమ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు..చీఫ్ మేనేజర్ శ్రీ చరణ్ అధ్యక్షత జరిగిన సన్మాన కార్యక్రమంలో డీ జీ, ఎస్, .ఏ, ఓ హైదరాబాద్ రమేష్, ఎస్ భి ఐ, స్టాఫ్ యూనియన్ అధికారులు రూప్ కాంత్, రవి, ప్రేమ్, ప్రదీప్, షణ్ముఖరావు మరియు చిరంజీవి, శ్రీనివాసరావ్, సతీష్, వంశీ, ప్రియాంక తో పాటు ఇతర బ్యాంకు సిబ్బంది మరియు విశ్రాంత సైనికుల సంఘం కమిటీ సభ్యులు, టి వై ఎస్ ఎస్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణు తదితరులు పాల్గొన్నారు.






# ఓసి ల హక్కుల సాధనకు 23న ఓసి ల మహా ధర్నాకు చలో ఢిల్లీ..

## ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పిలుపు

**జమ్మికుంట, ఫిబ్రవరి 01, గాండీవం :**

ఓసి ల హక్కుల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈనెల 23న ఓసి జేఏసీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జాతీయ స్థాయి ఓసి ల మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు. ఆదివారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం, మానకొండూర్, సైదాపూర్ మండలాల వివిధ ఓసి కుల సంఘాల రాష్ట్ర జిల్లా నాయకుల తో కలిసి ఈనెల 23న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ఓసి ల మహా ధర్నా విజయవంతం చేయాలని ఓసి జేఏసీ ఆధ్వర్యంలో సన్నాహక సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ,దేశ వ్యాప్తంగా ఉన్న అగ్రకుల పేద సామాజిక వర్గాలలోని పేద విద్యార్థినీ విద్యార్థులు, రైతులు , మహిళలకు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ విషయాల్లో జరుగుచున్న అన్యాయాన్ని పరిష్కరించుకునే దిశగా అన్ని వర్గాల ప్రజల పక్షాన దేశం నడి ఒడ్డున జరుగుచున్న ఈ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని. ధర్నా నిరసన కార్యక్రమం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కను విప్పు కలిగే విధంగా ఉంటుందని రామారావు తెలియజేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతుల్లేని 5 ఏండ్ల కాలపరిమితి కలిగి ఉండాలని, ఈడబ్లూఎస్ అర్హతకు వార్షికాదాయ పరిమితి 10 లక్షలకు పెంచాలని. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని, ప్రస్తుతం 50 శాతం పెంచకుండా ఉన్న రిజర్వేషన్లలో ఓసి లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈడబ్లూఎస్ రిజర్వేషన్లు అన్ని రాష్ట్రాల్లో సంపూర్ణంగా అమలు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులు పండించిన పంటలకు రైతే ధర నిర్ణయించే



భాగస్వామ్యం ఉండే చట్టం తేవాలని, రైతులకు రైతు భీమా వర్తించే పరిమితిని 70 సంవత్సరాలకు పెంచాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా ఓసి జేఏసీ అధ్యక్షుడుగా మానకొండూర్ మండల సదాశివపల్లి గ్రామానికి చెందిన ఏనుగు చొక్కారెడ్డిని జిల్లా నాయకుల ఆమోదంతో పోలాడి రామారావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెండ్యాల రాంరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏనుగు చొక్కారెడ్డి, ఉమ్మడి జిల్లా రెడ్డి సంఘాల నేత, ఓసి ఐకాస రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతిరెడ్డి రమణారెడ్డి, కర్క అనంతరెడ్డి తణుకు ప్రభాకర్, కలకుంట్ల సత్యనారాయణరావు, కలకంట్ల శేషు, గౌతంశర్మ, సర్పంచ్ బొల్లెడ్ల కమలా జగన్ రెడ్డి, ఇప్పలపల్లి నూతనరెడ్డి, సంఘం అధ్యక్షుడు గీట్ల సంపత్ రెడ్డి, అంబాల్ పూర్ రెడ్డి సంఘం అధ్యక్షుడు గుజ్జుల సంజీవ రెడ్డి, గీట్ల ఆనందరెడ్డీ, పాశం శ్రీదర్ రెడ్డి, చింతి రెడ్డి అన్నారెడ్డి, గీట్ల సంజీవరెడ్డి, ఐకాస రాష్ట్ర, జిల్లా నాయకులు పోల్సాని పీతాంబరరావు, యాళ్ల వెంకట్ రెడ్డి, మర్రి రాజిరెడ్డి, జనగామ దేవేందర్ రావు, పారిపెల్లి రాజిరెడ్డి, సంగసాని లింగారెడ్డి, కొక్కిరాల శ్రీనివాస్ రావు, గాజర్ల మల్లారెడ్డి, కొత్త వెంకట్ రెడ్డి, దేవరాజుల మనోహర్ శర్మ, గర్రెపల్లి శంకర్ లింగం తదితరులు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ విస్తృత ప్రచారం

**గోదావరిఖని ఫిబ్రవరి 01 గాండీవం**

కోల్ బెల్ట్ వ్యాప్తంగా ఉన్న అన్ని కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలంటూ సింగరేణి కార్మిక వాడల్లో కార్మికులను కోరారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, టిపిసిసి మరియు ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి గారి ఆదేశానుసారం,మంచిర్యాల కార్పొరేషన్ లోని నస్పూర్ 34వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యం -- కార్మికుల గెలుపే కాంగ్రెస్ గెలుపు



# ఆలూర్‌లో వైభవంగా బీమన్న దేవుడి ఉత్సవాలు

## ఆదివాసీ నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో ఘన నిర్వహణ

**ఆలూర్ ఫిబ్రవరి 01 గాండివం**

ఆలూర్ మండల కేంద్రంలో ఆదివారం బీమన్న దేవుడి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ ఉత్సవాలను ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం పెద్దమనుషుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో తిరుగుతూ దేవత మూర్తులను (గాధలను) గ్రామస్తులు ఊరేగింపుగా తీసుకువచ్చి, గ్రామ శివారులోని బీమన్న ఆలయానికి చేరవేశారు డప్పు చప్పుళ్లు, మంగళ హారతులు, బాణాసంచా కాల్పులతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. యువకులు ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొనగా, మహిళలు సంప్రదాయ వేషధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బీమన్న దేవుడికి గంగా జలాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అగ్ని గుండాల కార్యక్రమం అన్నదాన సత్రం ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఉత్సవాలకు మహిళలు భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ సోమవారం నాడు వ్రతాల కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్ రాజులు సాయిలు,సుదర్శన్, బుమన్న, నరేందర్, ముత్తెన్న, కిరణ్, గంగాధర్,నరేష్, చిన్నయ్య,చిన్న మల్లయ్య, అజయ్,ముత్తెన్న, కుల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాలుగోన్నారు.



# ఏజెన్సీ ప్రాంతంలో గ్రావెల్ దందా

## వన్ బై సెవెంటీ చట్టానికి తూట్లు

## అన్నపురెడ్డిపల్లి మండలంలో అక్రమ తవ్వకాలు జోరుగా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గాండీవం ఫిబ్రవరి 1**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో వన్ బై సెవెంటీ చట్టాన్ని ఉల్లంఘిస్తూ అక్రమ భూకబ్జాలు, గ్రావెల్ తవ్వకాలు కొనసాగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామపంచాయతీ పరిధిలో భారీ యంత్రాలతో గుంతలు తవ్వుతూ విలువైన గ్రావెల్ మట్టిని తరలిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో భూముల కొనుగోలు, విక్రయాలు నిషేధం అయినప్పటికీ, కొందరు వ్యక్తులు అధికారుల సహకారంతో రికార్డుల్లో మార్పులు చేసి ప్రభుత్వ భూములను తమ పేర్లపై మార్చుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పాత రికార్డుల్లో లేని భూములను కూడా తమవిగా చూపిస్తూ, బ్యాంకు రుణాలు పొందడం, అనంతరం వాటిలోని ఖనిజ వనరులను దోచుకోవడం జరుగుతుందని అంటున్నారు.

**రెవెన్యూ శాఖ మౌనం ఎందుకు?**

అక్రమ తవ్వకాలు మండల కేంద్రానికి సమీపంలోనే జరుగుతున్నప్పటికీ, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికంగా కొన్నేళ్లుగా అదే అధికారులు కొనసాగుతుండటంతో అక్రమార్కులతో వారికి సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయని ప్రజలు విమర్శిస్తున్నారు. సమాచారం ఇచ్చినా, ఫిర్యాదులు చేసినా సంబంధిత శాఖలు స్పందించకపోవడం వల్ల అధికారుల పాత్రపై సందేహాలు మరింత బలపడుతున్నాయి. "నన్నెవ్వరూ ఏమీ చేయలేరు" అన్న ధీమాతో అక్రమార్కులు



వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజాప్రతినిధులపై ప్రశ్నలు**

ఇటీవల ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు కూడా ఈ అక్రమాలపై మౌనం పాటించడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడేవారికి మధ్యవర్తులుగా కొందరు ప్రజాప్రతినిధులే వ్యవహరిస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

**పర్యావరణానికి ముప్పు**

భారీ స్థాయిలో గుంతలు తవ్వడం వల్ల భూగర్భజలాలు తగ్గిపోవడంతో పాటు పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ తవ్వకాలను నిలిపివేయకపోతే, అన్నపురెడ్డిపల్లి మండలం భవిష్యత్తులో తీవ్రమైన పర్యావరణ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకొని, బాధ్యులైన అధికారుల

# కేసీఆర్ గారిని ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుంది

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ ఫిబ్రవరీ 01 గాండీవం**

పరిపాలన చేతకాక,సిట్ అక్రమ కేసులు ఖబర్దార్ రేవంత్ రెడ్డి ప్రజలు అన్ని గమనిస్తున్నారు తగిన గుణపాఠం చెప్తారు. అని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిపై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు మేరకు నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి నిరసన తెలిపిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ గారిని ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని పాలన చేతగాక, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజల దృష్టి మళ్లించడానికి కేసీఆర్ గారిపై రాజకీయ వేధింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. కేసీఆర్ గారి జోలికి వస్తే రేవంత్ రెడ్డిని, ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొందపెట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మున్సిపాలిటీ నాయకులు బిఆర్ఎస్వి నాయకులు, యువత, సోషల్ మీడియా వారియర్స్, కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.





# రానున్నది బీ.ఆర్.ఎస్ ప్రభుత్వమే

## కాంగ్రెస్ నాయకులకు మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయం

= కేసీఆర్ పాలనను యావత్తూ తెలంగాణ సమాజం కోరుకుంటుంది

= మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్

మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్

**గోదావరిఖని ఫిబ్రవరి 01 గాండీవం**

మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెసు ఓటమి భయం పట్టుకున్న దని, ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ శ్రేణుల ఆత్మ స్థైర్యం దెబ్బతీసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ...రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని... కేసీఆర్ గారి పాలన ను యావత్తూ తెలంగాణ సమాజం కోరుకుంటున్నరని మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ గారి మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ గారు అన్నారు. అదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టిబిజికెఎస్ కార్యాలయం లో కరక సూజాత శ్రీనివాస్ గుండా కిషన్ జనగామ సదన్ కుమార్ బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు. వారిని మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ గారు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రాష్ట్రాన్నిపదేండ్ల పాటు అద్భుతంగా అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్కు సిట్ నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని మండిపడ్డారు. యావత్ తెలంగాణ సమాజానికి మార్గదర్శకుడిగా కేసీఆర్ ఉన్నారని



పేర్కొన్నారు. ఎన్నికల హామిలను నేరవేర్చకుండా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మట్టసం చేసిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బాకి కార్డులను ప్రచారంకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులకు చూపించి ప్రజలు నీలదీయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కేసీఆర్ హాయంలో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ పాలనలో జరుగుతున్న విధ్వంసం ప్రజలకు వివరించాలన్నారు. గెలుపే లక్ష్యంగా బీ.ఆర్.ఎస్ అభ్యర్థులు ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, గోపు అయిలయ్య యాదవ్, పర్లపల్లి రవి, మురళీధర్ రావు తదితరులు పాల్గొన్నారు,

# మౌలిక సదుపాయాల పరిశీలన.

**ఇల్లంతకుంట, ఫిబ్రవరి 1, గాండీవం:**

మండల కేంద్రంలో ప్రజలకు మౌలిక సదుపాయాల తీరుపై సర్పంచ్ మామిడి రాజు పరిశీలన నిర్వహించారు. మండల కేంద్రంలో 1,2,3,12 వార్డులో నెలకొన్న సమస్యలను వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ మామిడి రాజు పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిత్యం ఇంటింటి నుంచి చెత్త సేకరణ, మురుగు కాలువల్లో పూడికలు తీసివేత, మంచినీటి సరఫరా తదితరువంటి అంశాల పైన స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ ప్రజల ప్రాణ భద్రతా దృష్ట్యా సంబంధిత సమస్యల పైన తగిన చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు చేరాల వంశీ, రాకం సుమన్, నాయకులు ఒగ్గు రమేష్,కొట్టె వెంకన్న, ఎర్రోజు రవితేజ, దయ్యాల మహేష్, దయ్యాల రామకృష్ణ,సుమన్, సంజీవ్, దేవరాజు, మణివర్మ, శ్రీకాంత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# లక్ష్మి నరసింహ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**మల్లాపూర్,ఫిబ్రవరి 1, గాండీవం:**

మల్లాపూర్ మండలంలోని వెంకట్రావుపేట్, గొర్రెపల్లి, కొత్తదామరాజ్ పల్లి గ్రామాలలో జరిగిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో జువ్వాడి కృష్ణారావు తోపాటు వెంకట్రావు పేట సర్పంచ్ కనుముల వెంకటేష్, గొర్రెపల్లి సర్పంచ్ ఎలేటి వెంకటరెడ్డి, కొత్త ధామరాజ్ పల్లి సర్పంచ్ ఎగ్యారపు లింబాద్రి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి, పోతు శేఖర్,మహేష్ రెడ్డి, మట్ల సోమయ్య, నారాయణ, రవీందర్ ,బద్దం నర్సారెడ్డి, రఫీ, జీవన్ రెడ్డి, రమణయ్య, మాజీ సర్పంచులు జలపతి రెడ్డి, ఆనంద్ గౌడ్, కృష్ణ రెడ్డి,రాములు, ఆయా గ్రామాల ప్రజలు భక్తులు పాల్గొన్నారు



# వెంకట్రావుపేట లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం లో డాక్టర్ రఘు

**మల్లాపూర్, ఫిబ్రవరి 1, గాండీవం**

మల్లాపూర్ మండలం వెంకట్రావుపేట గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో బిజెపి నాయకులు డాక్టర్ చిట్నేని రఘు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, ఆమంద రాజు, నరేందర్ రెడ్డి, వేంపల్లి సర్పంచ్ రాజేందర్, బైన ప్రశాంత్, పెనుకల అశోక్, దివాకర్ రెడ్డి, రాజేందర్ నాయక్, లవంగ శివ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# బెంగళూరులో వింత ఇడ్లీ!

## ఐస్ క్రీమ్ పుల్లపై సర్వ్ చేస్తున్నారు!

**హైదరాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి 2 గాండీవం**



సాంప్రదాయ ఆహారపు అలవాట్లలో వస్తున్న వినూత్న మార్పులు నేటి కాలంలో అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఒక ప్రసిద్ధ హోటల్ యాజమాన్యం సరికొత్తగా ఆలోచించి "ఐస్ క్రీం పుల్ల ఇడ్లీ"ని ప్రజల ముందుకు తీసుకువచ్చింది. సాధారణంగా ప్లేటులో వడ్డించే ఇడ్లీలను ఇక్కడ ప్రత్యేకంగా ఐస్ క్రీం పుల్లలకు గుచ్చి సర్వ్ చేస్తున్నారు. దీని వెనుక ఉన్న ప్రధాన సాంకేతిక ఉద్దేశ్యం ఏమిటంటే, వినియోగదారులు తమ చేతులు ఏమాత్రం తడవకుండా, ఎంతో సౌకర్యవంతంగా ఆ ఇడ్లీని సాంబార్ లేదా చట్నీలో అద్దుకుని నేరుగా తినవచ్చు. మారుతున్న కాలానికి మరియు వేగవంతమైన జీవనశైలికి అనుగుణంగా ఆహార రంగంలో ఇటువంటి సృజనాత్మక ప్రయోగాలు రావడం విశేషం. ఈ వింత ఇడ్లీ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతూ చర్చనీయాంశంగా మారింది. ఆహార ప్రియులు కొందరు ఈ నూతన సృజనాత్మకతను ఎంతగానో మెచ్చుకుంటుండగా, మరికొందరు మన సాంప్రదాయ రుచుల యొక్క అసలు రూపం మారిపోతోందని అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా, బెంగళూరులో పుట్టిన ఈ వినూత్న ఆలోచన ఇప్పుడు దేశవ్యాప్తంగా అందరినీ ఆకర్షిస్తోంది.

# సార్వత్రిక విద్యకు దూరంగా బడ్జెట్ కేటాయింపులు

## - టిఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా

**సంగారెడ్డి జిల్లా,ప్రతినిధి, ఫిబ్రవరి 2 గాండీవం :**

కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయింపులు సార్వత్రిక విద్యా సాధన లక్ష్యానికి దూరంగా ఉన్నాయని టిఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె అశోక్ , బి సాయిలు అన్నారు. గత సంవత్సరం 1,28,650 కోట్లు కెటాయించగా ఈ సంవత్సరం 1,39,289 కోట్లు కేటాయించారు. అంకెల్లో స్వల్ప పెరుగుదల ఉన్నప్పటికీ మొత్తం బడ్జెట్ దామాషాలో తక్కువగానే ఉంటుంది. పెరిగిన ధరలతో పోలిస్తే మధ్యాహ్నం భోజనం, సమగ్ర శిక్ష కు కెటాయించిన బడ్జెట్ ఏమాత్రం సరిపోదు. జాతీయ విద్యా కమీషన్ సిఫారసు చేసిన విధంగా బడ్జెట్లో 10%, జిడిపిలో 6% కేటాయింపుకు అందనంత దూరంలో ప్రస్తుత కేటాయింపులు ఉన్నాయి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయడానికి వీలుగా బడ్జెట్ కేటాయింపులు పెంచాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది.

**ఉద్యోగులకు దక్కని ఊరట**

కేంద్ర బడ్జెట్ లో ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి పెరుగుతుందని ఆశించిన ఉద్యోగులకు ఊరట లభించలేదు. గత సంవత్సరం తీసుకువచ్చిన ఆదాయపన్ను చట్టం ప్రకారమే పన్ను స్లాబులు ఉంటాయని ప్రకటించటం అన్యాయం. గత 12 సంవత్సరాలుగా ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి పెంచలేదు. సేవింగ్స్ మొత్తాలపై రిబేటును పెంచలేదు. పాత విధానాన్ని కొనసాగిస్తూ, కొత్త విధానాన్ని ప్రోత్సహించడానికే కేంద్ర ప్రభుత్వం మొగ్గు చూపుతోందని టిఎస్ యుటిఎఫ్ నాయకులు విమర్శించారు.

కృతజ్ఞతలతో.....కే. అశోక్, బి సాయిలు అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి టిఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా

# కెసిఆర్ పై జారీ చేసిన విచారణ నోటీసులను ఖండిస్తూ

**నర్సాపూర్ 1 ఫిబ్రవరి (గాండీవం)**

నర్సాపూర్ పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పై జారీ చేసిన విచారణ నోటీసులను ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని సమర్థవంతంగా పాలించిన కేసీఆర్ గారిని విచారణకు పిలవడం అనవసరమని అన్నారు. చట్ట ప్రకారం కేసీఆర్ నివాసానికి వెళ్లి విచారణ జరపాల్సి ఉండగా, ప్రస్తుత ప్రభుత్వం రాజకీయ కక్షతో వ్యవహరిస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అనుకూలంగా కొందరు అధికారులు పని చేస్తూ, కేసీఆర్ ని అవమానించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని గుర్తు చేశారు. రానున్న రెండేళ్లలో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలోనే ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు..





# మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వంలోకి నీలం మధు..

**చిట్కుల్ పోచమ్మ గుడిలో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం..**

**కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఆయా వార్డు లలో ప్రచారం..**

**ప్రజల నుంచి అపూర్వ స్పందన..**

**(సంగారెడ్డి జిల్లా గాండీవం దినపత్రిక ఫిబ్రవరి 1 )**

పటాన్చెరు నియోజకవర్గం :-మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ప్రచారంలో పాల్గొన్నారు. అదివారం తన స్వగ్రామం చిట్కుల్ నుంచి మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ఆయన పోచమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ 5,6, వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలిసి ఇంటిఇంటికి ప్రచారం సాగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆయన ముందుకు సాగారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు 6 గారంటీలను అమలు చేస్తూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని దగ్గర చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని వివరించారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో నిర్లక్ష్యం చేయబడిన అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలను అందిస్తూ రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నాడని తెలిపారు. నూతనంగా



ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపాలిటీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ నిధులతో ప్రజలకు కావలసిన రోడ్లు, డ్రైనేజీలతో పాటు తాగునీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణాలు మొదలు పెడతామన్నారు. ఈ ప్రాంత ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మన ప్రాంత అభివృద్ధికి విశేషంగా సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో 6వ వార్డ్ అభ్యర్థి సుంకరి రవీందర్, 5వ వార్డ్ అభ్యర్థి సంగన్నగారి జ్యోతి, కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# నారాయణఖేడ్ మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప మృతి

**నారాయణఖేడ్ ఫిబ్రవరీ 01 గాండీవం**



నారాయణఖేడ్ మండలంలోని తుర్కాపల్లి గ్రామ మాజీ సర్పంచ్,మరియు జరాసంఘం ఆలయ కమిటీ సభ్యులు ఈశ్వరప్ప (55) శనివారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో హైదరాబాద్ తరలిస్తుండగా సంగారెడ్డి సమీపంలో మృతి చెందారు. ఆయన అకాల మృతి పట్ల కాంగ్రెస్ శ్రేణులు, కుటుంబీకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఎన్నికల కోడ్తో ప్రజావాణి రద్దు.

**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 01,గాండీవం:**



జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలతో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కోడ్ ముగిసే వరకు ప్రజల నుంచి వినతుల స్వీకరణ ఉండదని, ఆ తర్వాత యథావిధిగా కార్యక్రమం కొనసాగుతుందని, జిల్లా ప్రజలు ఈ మార్పును గమనించాలని కోరారు.

# కల్లడిలో గంగా జలాలతో దేవతామూర్తులకు అభిషేకం

**ఆలూర్ ఫిబ్రవరి 01గాండివం**

ఆలూర్ మండల కల్లడి గ్రామం లో ఆదివారం వీడీసీ ఆధ్వర్యంలో దేగాం నుండి గంగా జలాలను తీసుకుని వచ్చి దప్పు వాయిద్యాలతో మంగళ హారతులతో ఊరేగింపుగా గ్రామంలో ఉన్న అన్ని గుడిలలో గల విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వీడీసీ అధ్యక్షుడు మాట్లాడుతూ, "గ్రామంలో మంచిగా వర్షాలు పడాలని, రైతులకు పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ ప్రతి సంవత్సరం రెండు సార్లు గంగనీటి అభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీడిసి పెద్ద పెద్దమనుషులు గంగారాం, ప్రభాకర్, ప్రళయ్ తేజ్, మనీష్, సాయిరెడ్డి, రాజు శ్రీనివాస్, ఎం డి బాబన్న, రొడ్డ బాబన్న గంగారాం, రాజేష్, సంపత్,అనిల్, జావీద్ తదితరులు పాలుగోన్నారు.



# ఖాబర్దార్ రేవంత్ రెడ్డి:

## మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి గాండీవం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు,బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ, నేడు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి , ప్రభుత్వానికి నిరసన తెలిపిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి, కేసీఆర్ గారిని విచారణ పేరుతో కాలయాపన చేస్తుంది అని మహేష్ రెడ్డి గారు తెలిపారు. రానున్న పరిగి ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగ్గిన బుద్ధి చెప్తారు అని,పరిగిలో మున్సిపల్ లో బి ఆర్ ఎస్ గెలుపు ఖాయం అని, ధీమా వ్యక్తం చేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి







# తెలంగాణ బిసివై పీఏసీ సభ్యుడిగా గుయ్య సాయికృష్ణ యాదవ్ నియామకం

**జగిత్యాల/మల్లాపూర్, ఫిబ్రవరి 1, గాండీవం:**



భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) తెలంగాణ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సభ్యుడిగా జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది గుయ్యా సాయికృష్ణ యాదవ్‌ను నియమించారు. పార్టీ పట్ల ఆయన చూపుతున్న అంకితభావం, క్షేత్రస్థాయిలో ప్రజలతో కలిగిన బలమైన సంబంధాలను గుర్తించిన బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఈ పదవిని కేటాయించారు. ఈ నియామకంపై సాయికృష్ణ యాదవ్ సంతోషం వ్యక్తం చేస్తూ, తనపై నమ్మకం ఉంచి పీఏసీ సభ్యుడిగా అవకాశం కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. పార్టీ విధానాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతులను చేయడమే తన ప్రధాన లక్ష్యమని సాయికృష్ణ యాదవ్ స్పష్టం చేశారు.

# కలవచర్లలో తాళం వేసిన ఇంట్లో దొంగతనం తాళం కోసి లోపలికి చొరబడిన దుండగులు

## ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ శ్రీనివాస్

## సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 01,గాండీవం**





పెద్దపల్లి జిల్లా,రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. గ్రామానికి చెందిన కంచర్ల సాగరాచార్య అనే వ్యక్తి ఇంట్లో దొంగలు పడి, ఇంటి ప్రధాన దర్వాజా తాళాలు కోసి లోపలికి ప్రవేశించారు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి నిందితులు ఈ పనికి పాల్పడినట్లు తెలుస్తోంది. బీరువాలో ఉన్న విలువైన వస్తువులను చిందరవందర చేసినట్టు ప్రాథమిక సమాచారం. సంఘటనా స్థలానికి పోలీసుల చేరుక విషయం తెలుసుకున్న రామగిరి ఎస్ఐ శ్రీనివాస్ వెంటనే సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దొంగతనం జరిగిన తీరును పరిశీలించి,బాధితుల నుంచి వివరాలు సేకరించారు. క్లూస్ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలు సేకరించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. దొంగతనం వార్త తెలియగానే కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి సంఘటనా స్థలానికి చేరుకుని సాగరాచార్య కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామంలో భద్రతను పెంచాలని, రాత్రి పూట పోలీస్ గస్తీ ముమ్మరం చేయాలని ఎస్ఐను కోరారు. దర్యాప్తు ముమ్మరం ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దొంగిలించబడిన వస్తువుల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

# తాండూరులో కల్తీ కోవా స్థావరాలపై టాస్క్ ఫోర్స్ అధికారుల దాడి

## -- ఇద్దరు వ్యక్తుల అరెస్ట్: జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి గాండీవం న్యూస్**

ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా కల్తీ ఆహార పదార్థాలను తయారు చేస్తూ, విక్రయిస్తున్న వారిపై వికారాబాద్ జిల్లా పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారు అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, తెలిపారు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కల్తీ కోవా తయారీ మరియు విక్రయం జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎండి అన్వార్ పాషా మరియు టీమ్ అధికారులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు 120 కిలోల కల్తీ కోవాను స్వాధీనం చేసుకోన్నారు ఈ అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ప్రకాష్ విష్ణు మరియు హైదరాబాద్ చాంద్రాయణగుట్టకు చెందిన మొహమ్మద్ సల్మాన్ అనే ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీజ్ చేసిన కల్తీ కోవాతో పాటు నిందితులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం తాండూరు పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై తాండూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఆహార పదార్థాల కల్తీకి పాల్పడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా కల్తీ ఆహార పదార్థాల తయారీ లేదా విక్రయం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆమె ఈ సందర్భంగా ప్రజలకు కోరారు



# ఆపరేషన్ స్మైల్ విజయవంతం.

## జిల్లా లో 37 మశీది బాల కార్మికులకు విముక్తి

## -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 01 గాండీవం:**

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం ఒక్కో సబ్ డివిజన్ పరిధిలో ఒక సబ్- ఇన్స్ పెక్టర్, ముగ్గురు కానిస్టేబుల్స్,ఒక మహిళ కానిస్టేబుల్ ను ప్రత్యేకంగా కేటాయించి చైల్డ్ లైన్ తో





ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది . ఇందులో భాగంగా ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్- కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది ఇందులో 37 మంది బాలకార్మికులను గుర్తించి (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ) ముందు హాజరుపరచడం జరిగింది. అదేవిధంగా 18 సంవత్సరాలలోపు ఉన్న పిల్లల తో పని చేస్తున్న వారి పై ఐదు కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ... బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మానందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుంది అని అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరు అని తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు .పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

**హత్నూర ఫిబ్రవరి 1 గాండీవం:**

టిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడాని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ శ్రేణులు మండల కేంద్రమైన హత్నూర తోపాటు మండలంలోని గ్రామ గ్రామాన మండల బిఆర్ఎస్ కమిటీ ల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎక్కడ చూసినా నిరసన కార్యక్రమాలు కొనసాగాయి. దౌల్తాబాద్ చౌరస్తా లో రోడ్డుపై చేపట్టిన నిరసన ధర్నా కార్యక్రమంతోనర్సాపూర్,సంగారెడ్డి ,జోగిపేట్ ప్రధాన రహదారిపై భారీ ఎత్తున వాహనాలు బస్సులు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకుగురయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రీధర్ రెడ్డి అక్కడికి వచ్చి నిరసన కారులకు నచ్చ జెప్పడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమించారు. అనంతరం టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఫోన్ టాపింగ్ అనేది రాష్ట్ర అంతర్గత భద్రత గురించి చేస్తుందని అసలు అది కేసే కాదన్నారు కేవలం కక్ష సాధింపు చర్యలో భాగంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ ను ఇబ్బందులకు గురిచేసి త్వరలో జరిగే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నట్లు వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎక్కడికక్కడ వివిధ గ్రామాలలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్ ఇంట్లో భారీ నగదు, బంగారం పట్టుబడ్డాయి

**నాగర్ కర్నూల్ జిల్లా స్టాపర్ ఫిబ్రవరి 1 గాండీవం**

, ఆంధ్రప్రదేశ్: ఆదాయానికి మించిన ఆస్తులు (డా ) కలిగి ఉన్నారన్న ఆరోపణలపై ఏఏబీ (ఏసీబీ) అధికారులు వినుకొండ మున్సిపాలిటీ రెవెన్యూ అధికారి, ఇన్‌చార్జ్ కమిషనర్ యాదాల మహేశ్వరరావు ఇంట్లో పంజా విసిరారు. దర్శి, నరసరావుపేట, సత్తెనపల్లిలో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఈ దాడుల్లో నిందితుడు కుటుంబ సభ్యుల పేరిట 9 ఇంటి స్థలాలు, 2 ఫ్లాట్లు, వ్యవసాయ భూములు గుర్తించారు. అంతేకాకుండా 729 గ్రాముల బంగారం, లక్షల కొద్దీ నగదు, 9.2 కేజీల వెంటి, భారీ గృహోపకరణాలు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పాలనా వ్యవస్థలో అవినీతికి వ్యతిరేకంగా ఏఏబీ చర్యలు కొనసాగుతున్నాయి.



## లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మాజీ మంత్రి పూజలు

**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 01, గాండీవం:**

బీర్పూర్ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా లక్ష్మీ నరసింహస్వామి వారిని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి వారి కుమారుడు రాంచంద్ర రెడ్డి ఆదివారం దర్శనం చేసుకున్నారు. లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి కి ఆలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. కుటుంబ సమేతాన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ, ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందజేశారు.



## 17వ వార్డును ఆదర్శ కాలనీగా అన్ని విధాల అభివృద్ధి చేస్తా కల్లేపల్లి వినోద్

**జమ్మికుంట, ఫిబ్రవరి 01, గాండీవం :**



జమ్మికుంట మున్సిపాలిటీలో రాబోయే మున్సిపల్ ఎన్నికలలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 17వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ కాలనీగా పేరు తీసుకువస్తానని కల్లేపల్లి వినోద్ 17వ వార్డు స్వతంత్ర అభ్యర్థి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవత్వంతో 17వ వార్డు ప్రజలకు అన్నివిధాల అండగా నిలుస్తూ... వార్డు ప్రజల సమస్యలను తీర్చుతూ.. ఎల్లవేళలా వార్డులో ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి పనులు చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా పాటుపడతాననిఅన్నారు. మీ బిడ్డగా ఆదరించి గెలిపించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. 17వ వార్డు ప్రజలు ఆశీర్వదించి తన కి అవకాశం ఇస్తే నిస్వార్థంగా సేవ చేస్తూ వార్డు ప్రజలకు 24 గంటలు అందుబాటులోఉంటానని తెలిపారు. స్వార్థం కోసం రాజకీయాల్లోకి రావడం లేదని. నిస్వార్థంగా, నిష్పక్షపాతంగాప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ఎన్నికల బరిలో ఉంటున్నట్టు చెప్పారు.

## మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడు గా కట్ట మహేష్ ఏకగ్రీవం ఎన్నిక

**గొల్లపల్లి ( గాండీవం) పిబ్రవరి 1**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడు కట్ట మహేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. గౌరవ అధ్యక్షులు గంగుల రవీందర్. వైస్ ప్రెసిడెంట్ పడాల సత్తన్న. ప్రధాన కార్యదర్శి బోనగిరి పవన్. సహాయ కార్యదర్శి బీమా శంకరన్న. కోశాధికారి పుప్పాల లక్ష్మణ్. సహాయ కోశాధికారి పడాల పెద్ద సత్తన్న. ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కట్ట మహేష్ మాట్లాడుతూ. మా పైన నమ్మకంతో సంఘం అధ్యక్షుని పదవి బాధ్యతలు అప్పగిస్తున్న తోటి మున్నూరు కాపు సంఘం పెద్దలకు, సంఘ సభ్యులకు, యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి, హక్కులకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## తండ్రి ప్రేమకు వెలకట్టగలమా? కొడుకు చదువు కోసం అద్భుతాన్ని సృష్టించిన ఒక పేద తండ్రి మనసుని కదిలించే వాస్తవం!

**హైదరాబాద్,ప్రతినిధి, ఫిబ్రవరి 2 గాండీవం :**

నిజమైన ప్రేమకు పేదరికం అడ్డుకాదని నిరూపించిన ఒక అద్భుతమైన సంఘటన ఇది. తన కొడుకును పాఠశాలకు పంపే క్రమంలో, కనీసం ఒక స్కూల్ బ్యాగ్ కూడా కొనలేని స్థితిలో ఉన్న ఒక నిరుపేద తండ్రి నిరాశ చెందలేదు. తన కొడుకు చదువు ఆగిపోకూడదనే బలమైన సంకల్పంతో, తన చేతులతోనే ప్లాస్టిక్ వైర్లను ఉపయోగించి ఎంతో నైపుణ్యంతో ఒక అందమైన బ్యాగును అల్లి కొడుకుకు బహుమతిగా ఇచ్చాడు. ఆ తండ్రి పడ్డ కష్టం, కొడుకు పట్ల ఆయనకు ఉన్న అంతులేని ప్రేమ నేడు సోషల్ మీడియాలో ఎందరినో ఆకట్టుకుంటోంది. సౌకర్యాలు లేకపోయినా, కృషితో ఏదైనా సాధించవచ్చని ఈ చిత్రం మనకు తెలియజేస్తోంది. తండ్రి పడే తపన, పిల్లల భవిష్యత్తు కోసం ఆయన చేసే త్యాగం వెలకట్టలేనివి. ఈ స్ఫూర్తిదాయకమైన కథ ప్రతి ఒక్కరి హృదయాన్ని స్పృశిస్తుంది అనడంలో సందేహం లేదు. చదువు పట్ల ఆ తండ్రికి ఉన్న గౌరవం, కొడుకుపై ఉన్న మమకారం ఈ అద్భుతమైన సృజనకు దారితీసింది.



## వైభవంగా లక్ష్మీ సరస్వతి హోవనం

### మాతలచే సామూహిక అఖండ లలిత సహస్రణామ స్తోత్ర పారాయణం

**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 01 గాండీవం:**

జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని108 శ్రీ చక్ర సహిత లలితమాత ఆలయంలో లలితమాత జయంతి సందర్భంగా శ్రీ లలితా మూలమంత్ర సహిత లక్ష్మి సరస్వతీ హోవనయజ్ఞ కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. లలితమాత ఆలయ సేవా ట్రష్టు సభ్యులు, ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితామాత ఆలయంలో ఆదివారం మాఘ శుద్ధ పౌర్ణమినీ పురస్కరించుకొని ఐదుగురు దంపతులు పాల్గొనగ యజ్ఞం నిర్వహించారు. బ్రహ్మశ్రీ తీగుళ్ల విష్ణుశర్మ శాస్త్రోక్తంగా పూర్ణహుతి చేసి యజ్ఞకార్యక్రమాన్ని ముగించారు. లోక కళ్యాణర్థమై పౌర్ణమి సందర్భంగా ఉదయం 8 గంటలక నుండి సాయంత్రం వరకు మహిళలు లలితసాహస్రణమా పారాయణం గావించగా, ఉదయం పూట శ్రీ చక్రాలకు మహిళలు కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో నక్షత్ర హారతి, దీపాలంకరణ చేశారు. మాఘ మాసంలో జరుపుకొనే మొదటి పండగ పోచమ్మ తల్లికి చలి బోనం సమర్పిస్తారు. అందులో భాగంగానే జగిత్యాల పట్టణంలోని పోచమ్మవాడలోని పోచమ్మతల్లికి రాత్రి వండిన బోనాన్ని ఉదయమే మహిళలు చలి బోనంగా సమర్పించి కుటుంబాలను చల్లంగా చూడాలని బిసి సంక్షేమ సంఘం మహిళా రాష్ట్ర నాయకురాలు దాసరి రజని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మార రాజేశం, చెల్లం సత్తయ్య, సతీష్, రాజేష్, మహేందర్, పాంపట్టి సులోచన, ఉటూరి కళ్యాణి, పెద్ది అశ్విని, శ్రీదేవి, ఉటూరి అర్చన,భక్తులు, మాతలు పాల్గొన్నారు.



## కల్వచర్లలో 'సిసి కెమెరాల నిఘా మూడో కన్ను నేరాల నియంత్రణ

### గ్రామస్తుల రక్షణే మా ప్రాధాన్యత శరవేగంగా సిసి కెమెరాల ఏర్పాటు

### సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 01,గాండీవం**





పెద్దపల్లి జిల్లా,రామగిరి మండలం,కల్వచర్ల గ్రామాన్ని ఆదర్శవంతంగా,సురక్షితంగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి నడుం బిగించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు,నేరాల అదుపునకు గాను గ్రామ వ్యాప్తంగా అత్యంత ఆధునిక సాంకేతికత కలిగిన సిసి కెమెరాలను ఏర్పాటు చేసే పనులను ఆయన శరవేగంగా చేపడుతున్నారు. ఆదివారం నాడు గ్రామంలో కొనసాగుతున్న సిసి కెమెరాల పనులను సర్పంచ్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి వీధిలోనూ,ముఖ్యమైన కూడళ్లలోనూ నిఘా ఉండేలా కెమెరాలు ఉండాలని టెక్నీషియన్లకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామస్తుల భద్రత విషయంలో ఎక్కడా రాజీ పడబోమని,అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ 'మూడో కన్ను' ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. టెక్నీషియన్‌కు ఆదేశాలు. సిసి కెమెరాల ఏర్పాటు పనుల్లో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని,త్వరగా పనులు పూర్తి చేసి నిఘా నీడలోకి గ్రామాన్ని తీసుకురావాలని టెక్నీషియన్ రాజుకు సర్పంచ్ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో కూడా స్పష్టమైన విజువల్స్ వచ్చేలా నాణ్యమైన కెమెరాలను వాడుతున్నామని ఆయన పేర్కొన్నారు.

**హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**

గ్రామంలో ప్రధాన రవాణా మార్గాలతో పాటు లోపలి వీధుల్లో కూడా కెమెరాలు ఏర్పాటు చేయడం వల్లదొంగతనాలు తగ్గుతాయని,మహిళలు,పిల్లల రక్షణకు భరోసా కలుగుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ చూపుతున్న ప్రత్యేక చొరవను పలువురు ప్రశంసించారు.

## నర్సాపూర్ అభివృద్ధే లక్ష్యంగా మున్సిపల్ ఎన్నికల ప్రచారం

### -- ఆవుల రాజిరెడ్డి....

నర్సాపూర్ పట్టణంలోని 08వ, 15వ వార్డులలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు.

**మెదక్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 2 గాండీవం :**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నర్సాపూర్ పట్టణ సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపడమే కాంగ్రెస్ పార్టీ విధానమని తెలిపారు. ప్రజల విశ్వాసం, మద్దతుతో ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం నర్సాపూర్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన ఒక వార్డు మెంబర్‌తో పాటు పలువురు దీ=హా పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆవుల రాజిరెడ్డి గారు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





ప్రజల సమస్యలపై గాండీవం



# వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 28 వరకు.30 పోలీస్ యాక్ట్ అమలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి గాండీవం న్యూస్**



వికారాబాద్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని, ఈ నెల ఫిబ్రవరి1వ తేదీ నుండి 28వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ప్రకటించారు. ప్రజా జీవనానికి ఎటువంటి ఆటంకం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ చట్టం అమల్లో ఉన్న సమయంలో జిల్లా పరిధిలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి ధర్నాలు, రాస్తారోకోలు, బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు లేదా ప్రజలు గుంపులుగా చేరే కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.ఎస్పీ మాట్లాడుతూ, పండుగలు లేదా రాజకీయ సభల పేరుతో నిర్వహించే ఏ కార్యక్రమమైనా సరే, నిర్వాహకులు కనీసం వారం రోజుల ముందుగా సంబంధిత పోలీసు అధికారులకు దరఖాస్తు చేసుకుని లిఖితపూర్వక అనుమతి పొందాలని సూచించారు. అనుమతి పొందిన వారు కూడా నిర్దేశించిన నిబంధనలను అతిక్రమించకూడదని, ధ్వని కాలుష్యం కలిగించేలా లౌడ్ స్పీకర్లను పరిమితికి మించి వాడకూడదని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించేలా ప్రవర్తించినా, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగేలా రహదారులను దిగ్బంధించినా వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.ముఖ్యంగా సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్) వంటి వాటిలో తప్పుడు ప్రచారాలు చేసే వారిపై పోలీసు నిఘా ఉంటుందని, వారి పైన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు. కుల, మతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా పోస్టులు పెట్టినా లేదా రెచ్చగొట్టే వ్యాఖ్యలను షేర్ చేసినా ఐటీ యాక్ట్ మరియు 30 పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందిఅని, జిల్లా ప్రజలందరూ పోలీసు యంత్రాంగానికి సహకరించాలని, చట్టాన్ని గౌరవించి శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని ఎస్పీ స్నేహ మెహ్రా తెలియజేశారు

# కేసీఆర్‌పై సిట్ విచారణకు వ్యతిరేకంగా చిన్నంబావి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆందోళనలు

## .సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**గాండీవం న్యూస్ చిన్నంబావి**

చిన్నంబావి: మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌పై సిట్ విచారణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు మండల వ్యాప్తంగా తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ విధమైన కుట్ర రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతోందని వారు తీవ్రంగా విమర్శించారు.ఈ నేపథ్యంలో చిన్నంబావి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ ప్రభుత్వ తీరుపై ఘాటైన నినాదాలు చేశారు."కేసీఆర్‌పై సిట్ విచారణను వెంటనే ఉపసంహరించుకోవాలి","రాజకీయ కక్షతో కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం","ప్రజల మద్దతుతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుంది" అంటూ నినాదాలతో మండల కేంద్రం మార్మోగింది.బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ --"తెలంగాణను అభివృద్ధి పథంలో నిలిపిన కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. సిట్ విచారణ అనేది పూర్తిగా రాజకీయ డ్రామా మాత్రమే. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ కుట్రలు. అని ప్రజలు గమనిస్తున్నారు. ఈ అన్యాయానికి తగిన సమాధానం ప్రజలే ఇస్తారు," అని తీవ్రంగా మండిపడ్డారు.చిన్నంబావి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఈ నిరసనలో పాల్గొన్నారు., యువకులు కూడా భారీగా హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గ్రామగ్రామానా బీఆర్ఎస్ బలం ఇంకా చెక్కుచెదరలేదని ఈ కార్యక్రమం స్పష్టంగా చూపించిందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమం శాంతియుతంగా కొనసాగినప్పటికీ, పోలీసులు ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేపట్టి పరిస్థితిని పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ --"కేసీఆర్‌పై జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా మా పోరాటం ఆగదు.





ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం. అవసరమైతే మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతాం," అని హెచ్చరించారు.

# ఫోన్ ట్యాపింగ్.. ప్రతిపక్షాలపై రేవంత్ కుట్ర..

తెలంగాణ తెచ్చి, పదేళ్లు అభివృద్ధి చేసిన నేతపై విచారణ..

ఎన్నికల ముందే ఎందుకు విచారించాల్సి వస్తుంది..?

ప్రభుత్వం సమాధానం చెప్పాలి..

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప.

కేసీఆర్ పై విచారణను నిరసిస్తూ బీఆర్ఎస్ ధర్నా..

**టేక్మాల్ ఫిబ్రవరి 01, గాండీవం**

రాజుల కాలంలో కూడా గుడాచారుల వ్యవస్థ ఉండేది.. ఇంటలిజెన్స్ సంస్థలు ఎప్పుడైనా అసాంఘిక శక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేయడం సర్వసాధారణం.. దానికి ప్రభుత్వంతో ఎటువంటి సంబంధం ఉండదు.. కానీ ఆనాటి మా ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని, మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆయన కుటుంబాన్ని టార్గెట్ చేసి అరెస్ట్ చేసేందుకు విచారణ పేరిట కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల భక్తుల వీరప్ప ఆరోపించారు. కెసిఆర్ పై సిట్





విచారణను నిరసిస్తూ ఆదివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో చౌరస్తా వద్ద బొడ్మట్ పల్లి మెదక్ రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు 420 హామీలు ఇచ్చి అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సింది పోయి ప్రతిపక్షాలను టార్గెట్ చేసి డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా కొలువుత్తిన రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ఏం చేయాలి.. ఎలాంటి పథకాలు తేవాలి.. ఎలా అభివృద్ధి చేయాలి అన్నది పక్కనపెట్టి ప్రతిపక్షాలను ఎలా టార్గెట్ చేయాలి.. అని ఆలోచిస్తూ కూర్చున్నారని ఎద్దేవా చేశారు. ఉద్యమం ద్వారా తెలంగాణను తీసుకువచ్చి పదేళ్లపాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ద్వారా తెలంగాణ అభ్యున్నతికి పాటుపడిన కేసీఆర్ ను విచారించడం ఎన్నికలకు ముందు జరుగుతున్న కుట్రని ఆయన అన్నారు. ఎన్నికల ముందే ఇలా ఎందుకు చేయాల్సి వస్తుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కుట్రను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని అన్నారు. మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వీరప్ప కు నచ్చచెప్పి పరిస్థితిని శాంతింపజేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మండలంలోని ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

# అడ్వకేట్ మురళి పై దాడి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి గాండీవం న్యూస్**



వికారాబాద్ జిల్లా వికారాబాద్ 9వ వార్డ్ అభ్యర్థి పరిగి శివలీలా మురళి మున్సిపల్ పరిధిలోని సాయిబాబా సాయిబాబా కాలనీ, బూర్గుపల్లి, కాంగ్రెస్ టికెట్ ఆశించి న వ్యక్తి భర్త పై గుర్తు తెలియని వ్యక్తులు దాడీ శనివారం సుమారు 7 గంటలకు నా పై దాడి చేసి నా బైకు ధ్వంసం చేసి నాపై హత్యా ప్రయత్నం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు

# టేక్మాల్ లో హటరీర హటరీరీగా కుస్తీ పోటీలు

**టేక్మాల్ ఫిబ్రవరి 01, గాండీవం**

మెదక్ జిల్లాఅందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామం తుంబురీశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా అదివారం గ్రామ సర్పంచ్, నిరుడి దాస్, ఉప సర్పంచ్, ఎంపీ సుధాకర్, ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. కోబ్బరికాయ కుస్తీతో మొదలుకొని 5 తులాల వెండి కడేం కుస్తీ వరకూ అంగరంగా వైనవంగ కుస్తీ పోటీలు జరిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మల్లయోదులు కుస్తీ పట్టడం జరిగింది. ఈ కుస్తీ పోటీలకు మహారాష్ట్ర కర్ణాటక నాందేడ్ నిజామాబాద్ జహీరాబాద్ మెదక్ తో పాటు వివిధ ప్రాంతాల నుంచి మల్లాయోధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. చివరి కుస్తీ మహారాష్ట్ర దేగ్లూర్ కు చెందిన ఓంకార్ కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం అంతపుర్ గ్రామానికి కు చెందిన గంగాధర్ మల్లయోధుల కుస్తీ హటరీరా హటరీరుగా కొనసాగింది. చివరకు అంతపురంకు చెందిన గంగాధర్ పైల్వాన్ కుస్తీ గెలుపొందాడు. గెలుపొందిన కుస్తీ పైల్వాన్ కు సర్పంచ్ నిరుడి దాస్, ఉప సర్పంచ్, ఎంపీ సుధాకర్ చేతుల మీదుగా పూల మాల వేసి 5 తులాల వెండి కడెం బహూకరించాడు. ఆనంతరం తుంబురీశ్వర స్వామి దర్శించుకుని దివెనలు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో వార్డు మెంబర్లు శ్రీహరి, దేవసాయం, చత్రపతి శివాజీ యూత్ సభ్యులు, ప్రవీణ్ పటేల్, వెంకట్,గ్రామ పెద్దలు, రాఘవేంద్రర్, రాములు,నర్సింలు, కృష్ణ మూర్తి, రమేష్, రాజు, ముత్యం, మల్లేశం,శ్రీరాములు, రామకృష్ణ, వివిధ గ్రామాల ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రోడ్డ బాపన్న మరియు పన్నూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిందం మహేష్

**రామగిరి, పిబ్రవరి 01, గాండీవం**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంగురి రమేష్ తండ్రి క్రీఎశే అంగురి భూమయ్య దశదినకర్మ కార్యక్రమంలో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రోడ్డ బాపన్న మరియు పన్నూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిందం మహేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రీఎశే అంగురి భూమయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం అంగురి రమేష్ తో పాటు కుటుంబ సభ్యులను కలిసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యూ సి సీనియర్ నాయకుడు ఉయ్యాల కుమార్, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, పన్నూర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఏరావేనా అజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ధరల నియంత్రణ విధానం లో విఫలం.

## మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి

**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి01,గాండీవం:**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరుపేదలకు పూర్తి నిరాశజనకమైన బడ్జెట్ అని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి విమర్శించారు.జగిత్యాల లో ఆదివారం విజయలక్ష్మి మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ ధరలు అందుబాటులో తేకపోవడంతో సామాన్యులకు ధరలు అందుబాటులో లేకుండా పోతున్నాయన్నారు. యువతకు ఉపాధి కల్పించే స్పష్టమైన ప్రణాళిక లేదని, యువత, మహిళా అభివృద్ధి సంస్కరణలు కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని ఆమే ఆరోపించారు.కేంద్ర బడ్జెట్ అంత అంకెల గారడీ తప్ప, సామాన్యులకు ప్రయోజనం చేకూరలేదని విజయలక్ష్మి పేర్కొన్నారు.

# మలయాళీగా ఈ బడ్జెట్ నన్ను సంతృప్తి పర్చలేదు

మొదటి పేజీ తరువాయి

అందుకే 'ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేదను కేరళ పెడుతామనే ప్రకటన వస్తుందని ఎదురుచూశాం. కానీ ఆ ప్రస్తావన ఎక్కడుంది..? ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేస్తాం అన్నారు. కానీ ఎక్కడ అనేది చెప్పలేదు. కనీసం కేరళ పేరును కూడా బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. ఆఖరికి మత్స్యకారులు, కొబ్బరి తోటల విషయంలో కూడా కేరళ పేరు ప్రస్తావన రాలేదు' అని శశిథరూర్ అన్నారు.గత కొన్నేళ్లుగా చేస్తున్న బడ్జెట్ ప్రసంగాలలో ఇది చాలా చిన్నదని థరూర్ చెప్పారు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వారి కోసం ప్రభుత్వం ఎటువంటి ప్రోత్సాహక చర్యలు తీసుకోలేదని పెదవి విరిచారు. భవిష్యత్తులో కేంద్రం ఏం చేయబోతోందనే విషయంలో ఎలాంటి వివరాలు లేవన్నారు. ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కోసం 15 ఏళ్లుగా ఎదురుచూస్తున్నామని, దానిపై ఎటువంటి ప్రకటన రాలేదని అన్నారు.

## ఉద్యోగాలు లేని యువత, పడిపోతున్న తయారీ రంగం, దేశం నుంచి తరలిపోతున్న పెట్టుబడులు,

మొదటి పేజీ తరువాయి

ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.'ఉద్యోగాలు లేని యువత, పడిపోతున్న తయారీ రంగం, దేశం నుంచి తరలిపోతున్న పెట్టుబడులు, కుప్పకూలుతున్న కుటుంబ పొదుపు, రైతుల కష్టాలు, పొంచివున్న ప్రపంచ ఆర్థిక సంక్షోభాలు.. వీటన్నింటినీ బడ్జెట్ పట్టించుకోలేదు. దిద్దుబాటు చర్యలకు నిరాకరిస్తున్న ఈ బడ్జెట్, భారతదేశ వాస్తవ సంక్షోభాలపట్ల గుడ్డిగా వ్యవహరిస్తోంది' అని రాహుల్‌గాంధీ పోస్టు చేశారు. అంతకుముందు బడ్జెట్‌పై స్పందించాలని పార్లమెంట్ ఆవరణలో మీడియా కోరగా.. పార్లమెంట్‌లోనే మాట్లాడుతా అని రాహుల్ చెప్పారు.

# దిశానిర్దేశం లేని అబద్ధాల బడ్జెట్ :

మొదటి పేజీ తరువాయి

ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం దేశ ఆర్థికవ్యవస్థను సర్వనాశనం చేస్తోందని విమర్శించారు.ఈ బడ్జెట్‌కు ఎలాంటి లక్ష్యం లేదన్నారు. ఇది పూర్తిగా పేదలు, మహిళలు, రైతులు, యువత, సామాన్యులతో పాటు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు వ్యతిరేకమైనదని మమత మండిపడ్డారు. విద్యా రంగానికి కేటాయింపులు లేవని చెప్పారు. విద్యా సబ్సిడీ, సామాజిక భద్రతా సబ్సిడీ, ఎరువుల సబ్సిడీలను తగ్గించారని అన్నారు. ఈ బడ్జెట్ పూర్తిగా అబద్ధాల కుప్ప అని విమర్శించారు.

# పదవులు ముఖ్యం కాదు గ్రామ అభివృద్ధి ప్రధానం.!

## సొంతనిదులతో అభివృద్ధి పనులు ప్రారంభం.!

## మామిడిపల్లి గ్రామంలో ఇచ్చిన మాటకు కట్టుబడి అభివృద్ధి.!

## సర్పంచ్ మహబూబ్ పాటిల్.

**రాయికోడ్ మండలం, ప్రతినిధి, ఫిబ్రవరి 01 గాండీవం:**

రాయికోడ్ మండలం. మామిడిపల్లి గ్రామాల్లో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ శబానా నాజ్ మహబూబ్ పాటిల్ గ్రామ అభివృద్ధి నూతన వాటర్ ప్లాంట్ మరియు అంబేద్కర్ విగ్రహం పనులకు ఆదివార నాడు నూతన శ్రీకరం చుట్టారు. మామిడిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి బారి మెజార్టీతో విజయం సాధించగా, తమ గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తము అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వటంతో గెలుపొందిన వెంటనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. దీంతో గ్రామంలో ఉన్న ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్. శాబానా నాజ్ మహబూబ్ పాటిల్ మాట్లాడుతూ.. ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు మామిడిపల్లి గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో గ్రామ పంచాయతీని గ్రామ అభివృద్ధి కూడా పాటుపడతామని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్. సదక్ పటేల్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు. అసన్ పటేల్, నాయకులు బీమ్రావు పాటిల్, మహమూద్ మియా, సాకలి శంకర్, రజనీకాంత్ పటేల్, సల్మాన్ పటేల్, బ్యాగరీ లక్ష్మయ్య, గొల్ల వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సీట్ విచారణకు వ్యతిరేకంగా బి ఆర్ఎస్ శ్రేణుల నిరసన

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**వెల్దుర్తిమండల ప్రతినిధి,ఫిబ్రవరి 01**

తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ టాపింగ్ కేసులో సీట్ విచారణ ఎదుర్కొంటున్న టిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ విచారణను నిరసిస్తూ టిఆర్ఎస్ శ్రేణులు సీట్ విచారణకు వ్యతిరేకంగా ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల బి ఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహిస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఆదివారం తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఫోన్ టాపింగ్ నేపథ్యంలో కెసిఆర్ ను విచారణకు పిలవడం కక్ష సాధింపు చర్య అని మండిపడుతూ ఉమ్మడి మండలాల కార్యకర్తలు నిరసనలకు దిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న క్రమంలో అక్కడికి చేరుకున్న పోలీసులు బొమ్మకు అగ్గిపెట్టకుండా మంటలను ఆర్పి వేస్తూ టిఆర్ఎస్ నాయకులకు పోలీసులకు వాగివాదం తోపులాట ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ కోదండ కృష్ణ గౌడ్ ప్రతాప్ రెడ్డి అశోక్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తోట నరసింహులు జగ్గా అశోక్ గౌడ్ సర్పంచ్ల పురం మండల అధ్యక్షుడు రంగి కృష్ణ తో పాటు బిఆర్ శ్రేణులు మాసాయిపేట మండల బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తో పాటు మాసాపేట మండల బి ఆర్ ఎస్ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.





Published from SANGAREDDY and Printed at SMILYS ONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY Editor: AT Rajarao, E.mail: arimishettiatrajarao640@gmail.com, Cell: 9948462690. PRGI TGTEL/25/A0888